ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 20, జూలై 2025 16 పేజీలు





## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

16 లో..



### కమ్యూనిస్టులు లేకుండా చేయడం

# ఎవరి తరమూ కాదు

**అప్పుల పేరుతో హామీలు అమలు జాప్యం చేస్తే ఉద్యమ పోరాటాలకు సిద్ధం**

**ప్రజల పక్షాన మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలి**

**స్థానిక ఎన్నికల్లో పొత్తు కుదరకుంటే ఒంటరి పోరుకు సిద్ధం**

**సిపిఐ జిల్లా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

మధిర జూలై 19 ప్రభాతవార్త

బిజెపి నేతలు వారి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలను ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని ఈ క్రమంలో మావోయిస్టులను తుదముట్టిస్తామని కేంద్రమంత్రి హోం మంత్రి అమిత్ షా లాంటివారు ప్రగల్బాలు పలుకుతున్నారని ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ప్రారంభమైన సిపిఐ పార్టీ జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, బిజెపి నాయకులకు

7వ పేజీలో...



# అంగన్వాడిలో.. అంతర్యుద్ధం

2 లో..

**లంచాల ఆరోపణలతో దద్దరిల్లుతున్న దమ్మపేట**

**వీధినపడి గౌరవాన్ని కోల్పోతున్నారు**

**ముడుపులివ్వని వారికి వేధింపులేనా**

**తాము నరకం చూస్తున్నామంటూ వర్కర్ల కన్నీళ్లు**

**ఇదంతా కల్పితమని కొట్టిపారేసిన ఆ "హెడ్"**

**దమ్మపేట ఐసిడిఎస్‌లో క్రమశిక్షణ తప్పుతున్నదా**

అశ్వారావుపేటప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన సమాజాన్నందించేందుకు పనిచేయాల్సిన దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లోని ఓ "సర్కిల్" ఇప్పుడు వివాదాలబారిన పడుతున్నది. ఈ సెక్టార్ హెడ్‌కీ..టీచర్ల మధ్యన వర్గరాజకీయాలూ కక్షలూ కార్పణ్యాలూ తారాస్థాయికి చేరాయి. ఒకరిని చూస్తే మరొకరు కత్తులు నూరుకుంటున్నారు. బాధిత టీచర్లు కొందరు శనివారం ప్రభాతవార్త వద్ద తమగోడు చెప్పుకున్నారు. వారి ఆరోపణలు ఆవేదన చూస్తుంటే.,పరిస్థితి చేయిదాటిపోతున్నట్లే ఉంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది.

**బాధిత టీచర్ల ఆరోపణలు ఇలా ఉన్నాయి**

ప్రభాతవార్తకు ఫిర్యాదుచేసిన కొందరు అంగన్‌వాడీ వర్కర్లు చెబుతున్న విషయాలు చూస్తే బాధకలుగుతుంది. తమనుంచి ఆ "హెడ్" ప్రతీ నెలా లంచాలు గుంజుతున్నారని, ఈవెంట్స్ నిమిత్తం జమ అయిన డబ్బునుంచి పెద్దమొత్తంలో వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయం బయటపడి తిరిగి ఆడబ్బుని వెనక్కి ఇచ్చేశారని,



# ప్రేమ ఖరీదు.. రూ.1.40 కోట్లు?

2 లో..

**పాల్వంచలో ప్రేమ దోపిడి... సినీ ఫక్కీలో మోసం**

**- ప్రేమ పేరుతో రూ.1.40 కోట్లు మోసం**

**- సాఫ్ట్‌వేర్ ఉద్యోగినితో డబ్బుల కోసం పెళ్లి నటన**

పాల్వంచ, ప్రభాతవార్త:



2 లో..

### నాయకులను నమ్ముకుంటే

# ఉన్న గూడు పాయే!

**ఇందిరమ్మ పేరుతో గూడు లేకుండా చేసిన వైనం!**

**గూడు లేక సర్కారు స్కూల్లో ఉంటున్న కుటుంబం!**

**భట్టి వీరాభిమానికి చేదు అనుభవం**

ఆయనకు కాంగ్రెస్ పార్టీ అంటే ఎక్కడలేని ప్రాణం... మరి భట్టి విక్రమార్క పేరు ఎత్తితేనే వీరాభిమానం... మా నాయకుడు గెలిస్తే నీ చెంతకు వచ్చి నూటొక్క టెంకాయ కొడతానని, తలనీలాలు సమర్పించుకుంటానని స్వయంగా ఏడుకొండలవాడికే ఆనతినిచ్చిన అభిమానం ఆయన సొంతం... నాయకుడు గెలవగానే మంది మార్బలంతో వెళ్లి జమలాపురం వెంకన్న కు మొక్కులు సమర్పించుకున్న ఆత్మాభిమాని... పుట్టింది పెద్ద కులంలో అయినా నిరుపేద కూలీగా జీవనం సాగిస్తున్నాడు... ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని నీకే అగ్ర తాంబూలం అంటూ హస్తం నాయకులు చేసిన వాగ్దానపు హడావుడి తో ఉన్న రేకుల షెడ్డు తొలగించు కొని నిలువ నీడలేని దుస్థితిలో సర్కారు బడి ఆవరణలో కుటుంబంతో జీవనం సాగిస్తున్న పేదోడి దీనగాథ ఇది

- ఎర్రుపాలెం, ప్రభాతవార్త

## అంగన్‌వాడీలో అంతర్యుద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

ఐతే అసలు గుట్టు బయటకు చెప్పిందెవరో తేల్చాలనే కోణంగ్గర సమస్య మొదలైందని వీళ్ళు వివరించారు. వేసవి శెలవుల ప్రయోజనాలనూ వదిలిపెట్టడంలేదని, ఇంటి అద్దెనుంచి ప్రతీ నెలా ఇవ్వాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు పప్పు, నూనె, ప్యాకెట్లుకూడా సమర్పించుకోవాలని గొల్లుమ న్నారు. ఎవరైనా ఆయాలో వర్కర్లో తీవ్ర జబ్బుతో ఉన్నా వేధింపులు తప్పవని, కనీస కనికరం లేకుండా వేతనాల్లో కోతలు పెట్టేస్తారని అన్నారు. ప్రతీ ఉద్యోగికీ ఏదో ఒక కుటుంబ అవసరాలు ఉంటాయని, ఏదో సందర్భంలో డ్యూటీకి కాస్త అటుఇటుగా ఆలస్యంగా వస్తేచాలు ఇక వాళ్ళ అంతు చూసేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో చాకిరీ చేసే తమలోటి చిరుద్యోగులపై ఇలా ప్రతాపం చూపడం హేయమని, అనేక రిజిస్టర్లను తమ సొంత డబ్బుతో కొనుక్కుని మరీ సేవలు అందిస్తున్నామని వారు కన్నీళ్ళు పెట్టుకున్నారు. తక్షణం దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సదరు హెడ్‌ని తక్షణం ఇక్కడినుంచి బదిలీ చేయాలని వీరు డిమాండ్ చేశారు.

ఈ ఆరోపణల్లో వాస్తవాలేంటో..,అసలేం జరిగిందో రెండవ వైపునుంచి కూడా తెలుసుకోవాల్సి ఉన్నందున, కేవలం ఒకరి ఆరోపణలనే పరిగణలోకి తీసుకోకూడదు కాబట్టి దమ్మపేట సిడిపిఒ హేమసత్యతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆమె స్పందించలేదు. ఐతే ఎవరైతే వర్కర్ల చేత ఆరోప ణలు ఎదుర్కుంటున్నారో ఆ 'హెడ్' మాత్రం దీన్ని తీవ్రంగా ఖండించారు. మామూళ్ళ వసూ ళ్ళు అనేది ఆధారం లేని ఆరోపణ అని, అంగన్ వాడీ సెంటర్ల పనితీరును దార్లో పెట్టేందుకు తనవంతు చేస్తున్న ప్రయత్నాలు వారికి రుచించడంలేదని, అందుకనే కావాలని లేనిపోని అభాండాలు ఇలా వేస్తున్నారని నొచ్చుకున్నారు. చిన్న ఉద్యోగులనే మానవతాదృక్పథంతో తాను చాలా జాగ్రత్తగా విధులు నిర్వహిస్తుంటానని, ఎవరినీ ఎప్పుడూ బాధపెట్టలేదని, తానెలాంటి విచారణకైనా సిద్ధమన్నారు.

## నాయకులను నమ్ముకుంటే ఉన్న గూడు పోయే!

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే పేదల కళ్ళలో సంక్షేమ ఫలాల ఆనందాలు సొంతింటి కల సహకారం వంటి ఆశల పల్లకిలో ఊరేగాడు స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి వీరాభిమాని గా పేరు ఉన్న బొర్రా వెంకటేశ్వరరావు. ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన ఈయన కులానికి కమ్మ అయినప్పటికీ నిరుపేద కుటుంబం ఈయనది. ఉన్న ఎకరంన్నర పొలం తో పాటు నిలువ నీడకు ఉన్న ఒ రేకుల షెడ్డు లాంటి ఇల్లు ఈయన సొంతం. పుట్టుకతోనే కాంగ్రెస్ కుటుంబానికి చెందిన వారైనా ఈ కుటుంబం స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అంటే ఎనలేని వీరాభిమానం. ఈయన మా నాయకుడు భట్టి విక్రమార్క గెలవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, నాయకునికి మంచి పదవి రావాలని తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ముడుపు తో మొక్కుకున్నాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం డిప్యూటీ సీఎం గా బట్టి విక్రమార్క పదవి చేపట్టడంతో గ్రామంలోని తన కుటుంబ సభ్యులు బంధువులు ఇతరులతో కలిసి వెంకన్న స్వామిని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకొని నూట ఒక్క టెంకాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడం దాని కి సంబంధించి సర్వే పూర్తి చేసి లబ్ధిదారుల జాబితాను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఫైనల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్టులో బొర్రా వెంకటేశ్వర్లు కుటుంబానికి అర్హుల జాబితాలో చోటు దక్కింది. దీంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక క్లస్టర్ ఇంచార్జిల ఆదేశాలతో ఉన్న రేకుల షెడ్డు ను తొలగించుకోవాలని అధికారులు వచ్చి పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారని చెప్పడంతో, వారి మాటలు నమ్మిన ఈ కుటుంబం ఉన్న రేకుల షెడ్డు తొలగించుకొని అధికారుల కోసం ఎదురు చూడ సాగింది. అయితే గ్రామంలో ఎంపిక చేసిన 24 మంది లబ్ధిదారుల జాబితాలో తుది జాబితా లో ఈ కుటుంబానికి స్థానం దక్కకపోవడంతో బాధితుని కుటుంబం రోడ్డున పడింది. అప్పటివరకు ఇల్లు మంజూరు విషయంలో మాటలు చెప్పిన నాయకులు ఆ తర్వాత మాట మార్చారు. ప్రస్తుతం కూలి చేసుకుంటే తప్ప జీవనం సాగించలేని ఈయన కుటుంబం ఆశ్రయం కోసం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో సేద తీరుతోంది. నిరుపేదలకు దక్కాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొంతమంది నాయకుల అత్యుత్సాహం పేద కుటుంబాల పాలిట శాపంగా మారగా, వారు చేసిన అనాలోచిత నిర్ణయాలతో ప్రజాప్రతినిధులకు అపవాదు వచ్చే పరిస్థితులు నెలకొనడం పరిపాటిగా మారింది. అన్ని అర్హతలు ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడానికి గల కారణం ఏంటిదో నాయకులు వెల్లడించకపోగా, జరిగిన తప్పిదంపై ఆ కుటుంబానికి భరోసా ఇచ్చే పరిస్థితులు కూడా లేకుండా పోవడంతో అధికార పార్టీకి వీరాభిమానిగా ఉన్న బాధిత కుటుంబం తనకు జరిగిన అన్యాయంపై ఎవరికి చెప్పుకోవాలంటూ కుమిలిపోతున్న పరిస్థితి. ఈ విషయంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బొర్రా వెంకటేశ్వరరావు కుటుంబం వేడుకుంటుంది.

## ప్రేమ ఖరీదు.. రూ.1.40 కోట్లు...?

- పాల్వంచలో ప్రేమ దోపిడి... సినీ ఫక్కీలో మోసం
- ప్రేమ పేరుతో రూ.1.40 కోట్లు మోసం
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగినితో డబ్బుల కోసం పెళ్లి నటన
- డబ్బులు తీసుకున్న తర్వాత ప్లేట్ ఫిరాయించిన వ్యాపారి
- డబ్బులు రాలే.. పరువుపాయే...
- కొందరి సమక్షంలో సెటిల్‌మెంట్ చేసినట్లు సమాచారం..
- కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల్లో ఇదే చర్చ...

పాల్వంచ, ప్రభాతవార్త:

'మనం సినిమాల్లో ఎప్పుడూ చూస్తూనే ఉంటాం... ఇప్పుడు తాజాగా టీవీ సీరియల్స్‌లో కూడా ఇదే తంతు... ఓ యువతిని ప్రేమ పేరుతో మోసం చేయడం... ఆమె వద్ద నుంచి డబ్బులు లాక్కొని చెక్కేయడం... తాను ధనవంతుడిని, తమకు పెద్ద పెద్ద వ్యాపారాలు ఉన్నాయి... తనకింకా పెళ్లి కాలేదు... ఇలాంటి మాటలు చెప్పి నయవంచనకు పాల్పడుతున్నారు. కొంచెం ఎర్రగా బుర్రగా ఉంటే చాలు... ఇక యువతులను ఫ్లాట్ చేసే ఆలోచనతోనే కొంతమంది యువకులు ప్రేమవలలు విసురుతుంటారు..''

చాలా వరకు యువతులు తమ పట్ల జాలి చూపిస్తే చాలు... ఎదుటి వారు ఎంతో మంచివారని నమ్మేస్తారు. అచ్చం అలానే.. ఓ సినిమాలో చూపించినట్లుగా ఓ వ్యక్తి తాను ధనవంతుడినని, ఇంకా పెళ్లి కాలేదని నమ్మబలికి జిల్లాలోని దమ్మపేట సమీపంలో ఉండే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే యువతిని మోసం చేశాడు. ప్రేమ ప్రయాణంలో సదరు వ్యక్తి అడిగినట్లు ఆ యువతి డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్లింది. ఇలా వేలు కాదు లక్షలు కాదు... ఏకంగా రూ.1.40 కోట్లు ముట్టజెప్పేసింది. తాను నమ్ముకున్న వాడు తనని మోసం చేయడవని, తనకు తోడుగా ఉంటాడని భావించి... ఏ నాటికైనా తాను సంపాదించేది మొత్తం ఇద్దరికి చెందుతాయని నమ్మి డబ్బులు ఇస్తే... ఇప్పుడు నట్టేటా ముంచేశాడు. ప్రేమపేరుతో నయవంచనకు పాల్పడ్డాడు. వెరసి మొత్తం అయిన తర్వాత చూస్తే... సదరు వ్యక్తి వివాహి తుడు... తాను చెప్పినదంతా మోసం.. అబద్దవ ని, తాను నమ్మిన వాడు మోసగాడని, తాను నిలువునా మోసపోయానని భావించిన సదరు యువతి అవాక్కైంది. తాను ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేస్తున్నా కానీ ఇలాంటి ఫ్రాడ్ మాటలు నమ్మి ఎలా మోసపోయానని అనుకొని తనపై తానే అసహ్యపడింది... వెరసి తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో పెద్దమనుషుల మధ్య పంచాయతీ కూడా పెట్టించారు..

### - ప్రేమ పేరుతో రూ.1.40 కోట్లు మోసం

తన మాటలు ఎంతో తీయగా... తేనె పలు కులు పలుకుతూ... తనపై మరింత ఇష్టం పెంచు కునే విధంగా ఓ కిరాతకుడు ప్రవర్తిం చడంతో సదరు యువతి కూడా అతన్ని నమ్మి ంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా కానీ తనను అర్థం చేసు కునే వాడు దొరికాడని అనుకొని ఆ యువతి మొత్తం రూ.కోటి 40 లక్షలు డబ్బులు ముట్ట జెప్పింది. అయితే తనకు పెళ్లి కాలేదు... తనను లవ్ చేస్తావా... నిన్నే పెళ్లి చేసుకుంటా అని మాయమాటలు చెప్పి ఆ యువతిని మోసం చేసి ఆమె దగ్గర డబ్బులు గుంజేశాడు. సుమారు రెం డు నెలల కిందట తాను మోసపోయానని తెలు సుకొని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టిస్తే... తాను అకౌంట్ ఇస్తానని అందరి ముందు ఒప్పుకున్నాడు... సదరు వ్యక్తి స్థానికుడు కాదు. వేరే రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇప్పటి వరకు కూడా సదరు యువతికి ఎలాంటి డబ్బులు ఇవ్వలేదు. ఇలాంటి వారిని ఖచ్చితంగా శిక్షించాలనిమహిళా సంఘాలు కోరుకుంటున్నారు.

### - డబ్బులు రాలే.. పరువుపాయే...

పాల్వంచలో వ్యాపారం చేసుకునే వ్యక్తి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని మోసం చేసి ఆమె వద్ద నుంచి రూ. కోటి 40 లక్షలు గుంజేశాడు. ఈ విషయమై పెద్దమనుషులు పంచాయతీ చేసినా కానీ డబ్బులు రాలేదు. తాను మోసపోయాను... తన డబ్బులు తనకు ఇప్పించాలని చెప్తే అందరి ముందు ఒప్పుకున్న వాడు ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదు. అసలే వాటి ఊసే లేదు. అయితే డబ్బులు కూడా రాలే.. పరువు పాయే అంటూ ఆ యువతి ఆవేదన చెందుతుంది. డబ్బులు తీసుకొని తర్వాత హ్యాండ్ ఇచ్చిన వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని సదరు యువతి, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ అధికారులు ఈ విషయంపై పూర్తి విచారణ జరిపించి సదరు యువతికి ఎలాంటి నష్టం జరగకుండా ఆమెకు రావాల్సిన నగదును ఇప్పించి ప్రేమ పేరుతో నయవంచనకు పాల్పడుతున్న సదరు వ్యక్తిని కటకటాలపాడు చేయాలని పలువురు కోరుకుంటున్నారు. అయితే ఇప్పుడు ఎక్కడ విన్న ఇదే విషయంపై సోషల్ మీడియాలో కూడా ఇదే విషయం ఇప్పుడు, పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ విషయంపై విచారణ జరిపి బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయి.

## అబూజ్ మఢ్ ఎన్ కౌంటర్ మృతదేహాల గుర్తింపు

ఒక్కొక్కరిపై రూ. 8 లక్షల రివార్డు

చర్ల, జూలై 19 (ప్రభాతవార్త )

ఛత్తీస్‌ఘడ్ నారాయణ్ పూర్ జిల్లా అబూజ్ మఢ్ అటవీప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పులలో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహల వివరాలను నారాయణ్ పూర్ జిల్లా ఎస్ పి ప్రభాత్ కుమార్ వెల్లడించారు. మృతిచెందిన వారంతా డిపిసిఎం కేడర్ కలిగిన పి ఎల్ జి ఏ ప్లాటూన్ నెంబర్ 1 కు చెందిన దళ సభ్యులు ఉన్నారు. మృతి చెందిన వారందరిపై రూ. 8 లక్షల రివార్డు కలిగిఉన్నారు.సుక్మా జిల్లా దల్ల గ్రామానికి చెందిన డివిసిఎం, పి ఎల్ జి ఏ ప్లాటూన్ 1 కమాండర్ పూనెం రాహుల్ అలియాస్ పూనెం లచ్చు, సుక్మా జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధి సూర్పన్ గూడ గ్రామానికి చెందిన పి ఎల్ జి ఏ ప్లాటూన్ నెంబర్ 1 దళ సభ్యురాలు తాటి ఉంగి, నారాయణ్ పూర్ జిల్లా సోన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి వాలా గ్రామానికి చెందిన ప్లాటూన్ 1 దళ సభ్యురాలు మనీష, బీజపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధి తోడ్కా గ్రామానికి చెందిన ప్లాటూన్ 1 దళ సభ్యురాలు తాటి మీన అలియాస్ సోమరి అలియాస్ చోటి, బీజపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధి కమలాపురం గ్రామానికి చెందిన ప్లాటూన్ 1 దళ సభ్యుడు హరీష్ అలియాస్ కోస, నారాయణ్ పూర్ జిల్లా ధనోరా పోలీస్ స్టేషన్ పరిధి మలస్కట్ట గ్రామానికి చెందిన ప్లాటూన్ 1 సభ్యుడు కుండం బుదరి ఉన్నారు. మృతిచెందిన మావోయిస్టుల దగ్గర నుండి ఒక ఏకే 47, ఒక ఎస్ ఎల్ ఆర్, రెండు బిజిఎల్, ఇతర ఆయుధాలను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ పి వెల్లడించారు.

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు

- మొదటి కాన్పులో ఆపరేషన్ అయిన గర్భిణికి నార్మల్ డెలివరీ చేసిన సిబ్బంది

కొత్తగూడెం, జూలై 17 - ప్రభాతవార్త:



కరకగూడెం మండలం మద్దెలగూడెం కి చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లు ఇల్లందు మండలం సుదిమల్ల కి వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో లో ఈ రోజు ఉదయం పది గంటలకు చేరారు. ఆమెను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండండి మగ బిడ్డకి పురుడు పోశారు. అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు,వైద్య సిబ్బంది చొరవ చూపడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారు కానీ ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయినా కూడా రెండో కాన్పు సుఖప్రసవం / నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. నిబద్ధత తో చొరవ తీసుకుని నార్మల్ డెలివరీ కి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక , నర్సింగ్ ఆఫీసర్ అనూష ని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ,డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు

## కుల మతాలకతీతంగా జరిపే ముస్లింల పండుగ కొడిపీరీల పండుగ

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 17 - ప్రభాతవార్త:



కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు జరుపుకునే ముస్లింల పండుగ కొడిపీరీల పండుగ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మొహర్రం పండుగ అనంతరం వారి సోదరులు అయిన కొడిపీరీలు (ఇమామ్ కాసిం, మౌలాలి, నాలే హైదర్) పండుగను 10 రోజులు నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి చివరి రోజున కొడిపీరీలను పాత పాల్వంచ లోని వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించే పండుగ కొడిపీరీలు పండుగ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కొడిపీరీల నిర్వాహకులు బాబుమియా అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుప్ప అలీ, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి యువ రైతు మృతి

## - ప్రాణాలతో బయటపడ్డ భార్య కవిత

## - వెంకటాయ తండాలో విషాద చాయలు





చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామంలో శనివారం పిడుగు పడి యువ రైతు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం వెంకటాయ తండా గ్రామానికి చెందిన గుగులోత్ రవి 30 సంవత్సరాలు అనే యువ రైతు శనివారం పిడుగు పడి మృతి చెందినాడు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ప్రతిరోజు మాదిరిగానే శనివారం కూడా రవి అతని భార్య కవిత తమ వ్యవసాయ భూములో అరక దున్నుతున్న క్రమంలో ఒకసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పక్కనే ఉన్న చెట్టు కిందకు భార్య భర్తలు వెళ్లే క్రమంలో భర్త త్వరగా వెళ్లడం భార్య కవిత వెనక కావడంతో ఒక్కసారిగా మెరుపుతో పిడుగు రవి బుజంపై పడడంతో కవిత కళ్ళు మూసి తెరిచి చూసేలోపే భర్త పడిపోయి ఉండడాన్ని చూసిన కవిత కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు పరీక్షించిన డాక్టర్లు రవి అప్పటికే. మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు విషయం తెలిసిన రెవిన్యూ అధికారులు మృతుని ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నుండి రావాల్సినవి అన్ని వచ్చేలా చూస్తామన్నారు రేపు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించినట్లు ఆయన తెలిపారు అప్పటివరకు ఇద్దరు కలిసి వ్యవసాయ పని లో ఉన్న భర్తని కవిత కళ్ళముందే గద్ద వచ్చి తన్నుకు పోయినట్లు భర్త మృతి చెందడంతో మృతి దేహం పై పడి బోరుణ విలపించింది కవిత రోదనలు అక్కడ ఉన్న అందరిని కంటతడి పెట్టించింది.

# పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

## - పేకాటస్థలంలో 20 వేలు నగదు, 4 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం



అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):

అన్నపురెడ్డిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పెంట్లం గ్రామపంచాయతీ కంపగూడెం గ్రామసమీపంలో పేకాటరాయుళ్ళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జూదం ఆడుతున్నారన్న విశ్వాసనీయ సమాచారంతో పోలీస్స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖర్.పోలీస్ సిబ్బందితో చాకచక్యంగా వ్యవహరించి.పేకాట స్థావరంపై మెరుపు దాడిచేశారు .పేకాట ఆడుతున్న నలుగురు పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్నామని.ఒక వ్యక్తి పరారీ అయ్యాడని తెలియజేశారు. పేకాటస్థలంలో ఉన్న 20 వేలు నగదు, 4 మొబైల్ ఫోన్లు,ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేశామన్నారు.

**ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరిక:**

పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే జూద క్రీడలపై ఉక్కు పాదం మోపుతామని.కుటుంబాలు అభాసుపాలైయ్యేందుకు కారకమైన క్రీడలను ప్రోత్స హించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరించారు. పేకాట స్థావరంపై నిర్వహించిన దాడిలో పోలీస్ కానిస్టేబుళ్లు సురేష్ కృష్ణ భాస్కర్ ఉన్నారు.

# పెద్ద సైదులు ఇకలేరు...

## - గుండెపోటుతో మృతి

## - నివాళులర్పించిన పలు రాజకీయ నాయకులు

## - స్నేహితులు తమ్ముడుకి తలకొరివి పెట్టి అందరికీ ఆదర్శంగా నిలిచిన అన్న చిన్నప్ప





చంద్రుగొండ ప్రభాతవార్త :

మండల కేంద్రంలోనే కాదు చుట్టు ప్రక్కల గ్రామాలలో సైదులు తెలియని వారు అంటూ ఎవరూ లేరు..... ఆయన అందరికీ బంధువుగా మారి గ్రామాలలో ఏ శుభకార్యము లోనైనా ఆయన కనబడి అందరిని పలకరిస్తూ వారు వడ్డించిన భోజనాన్ని ఆరగించి వారిని ఆశీర్వదించి అక్కడ నుండి వెళ్లిపోతాడు అతడే సోమనపల్లి పెద్ద సైదులు . సైదులు జీవనశైలి పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన సోమనపల్లి ముత్యం చుక్కమ్మ దంపతులకు కూతుర్లతో పాటు ముగ్గురు కుమారులు కాగా రెండవ కుమారుడు సైదులు కి అందరిలానే పెండ్లి చేసిన కొద్ది నెలలకే సైదులుని వదిలి వెళ్లి పోవడం సైదులు నీ చూసుకునే వారు లేకపోవడం తో అప్పటినుండి అన్న చిన్నప్ప దగ్గరే ఉంటూ జీవనం సాగిస్తున్న సైదులు 70 సంవత్సరాలు మృతి చెందడంతో అన్ని తానై తమ్ముడికి తల కొరివి పెట్టి అందరికీ ఆదర్శంగా చిన్నప్ప నిలిచాడు. చిన్నప్పే కాదు తన కుమారులు వెంకటేశ్వర్లు (ఎస్ వి) సత్యం నారాయణ ల కు వరసకు బాబాయి అయిన తండ్రిలా భావించి ఆయన నీ ఎక్కడా తగ్గకుండా వారు చూడడమే కాకుండా వారి కుటుంబ సభ్యులు సైతం సైదులు పై ప్రేమానురాగాలు పంచుతూ సైదులును కాపాడుకుంటున్న క్రమంలో గత కొన్ని రోజుల క్రితం స్వల్ప గుండెపోటు రావడంతో ఆయన్ని ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స పొంది శుక్రవారం రాత్రి 7 గంటలకు చంద్రుగొండ చేరుకొనగా అర్ధరాత్రి హఠాత్తుగా మరోసారి గుండెపోటు రావడంతో సైదులు మృతి చెందినట్లు అన్న చెన్నప్ప తెలిపారు.అందరి ఆప్తమిత్రుడు సైదులు మృతి చెందిన విషయం తెలుసుకొని మండలంలో పలు రాజకీయ నాయకులు ఆయన స్నేహితులు ఆయన నివాళులు అర్పించారు. ప్రధాన సెంటర్లో ఓ పండ్ల చిరు మహిళ వ్యాపారి తన వ్యాపార అభివృద్ధికి సహాయం చేస్తూ ఉంటున్న సైదులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమై నఘటన అక్కడ ఉన్న అందరిని మరింత భావోద్వేయానికి గురిచేసింది.

# బాల్య వివాహాలు చేసి చిన్నారుల జీవితాలను నాశనం చేయొద్దు

## - జిల్లా న్యాయాధి కార సేవా సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి రాజేందర్



చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలో బాల్య వివాహాలు చేసి చిన్నారుల జీవితాలను నాశనం చేయరాదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ అన్నారు చంద్రుగొండ మండలం మహమ్మద్ నగర్ గ్రామంలో శనివారం బాల్య వివాహాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు శిక్ష లక్ష జరిమానా విధిస్తారని ఆయన తెలిపారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లు తెలిస్తే 1098 నంబర్కు సమాచారం ఇవ్వాలన్నారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని ఆయన తెలిపారు బాల్య వివాహాల వల్ల చిన్నారుల జీవితాలు పాడైపోతాయన్నారు బాల్యవివాహాలు జరిగినప్పుడు తల్లిదండ్రులతో పాటు అక్కడికి వచ్చిన బంధువులు పై కేసులు నమోదు చేస్తారని ఆయన వివరించారు బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు చూడాలన్నారు బాల్య వివాహాలు చేసే వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు రద్దు చేయడంతో పాటు జైలు పాలు అవుతారని ఆయన తెలిపారు మహిళల గృహ హింసకి సంబంధించిన సమస్యలపై 181 కి సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలోని ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ దుర్మరణం

## - పుట్టినరోజు నాడే... మృత్యువాత...

## - ఆటోను ఢీ కొట్టిన డీసీఎం వ్యాన్...

లక్ష్మీదేవిపల్లి, జూలై 17 - ప్రభాతవార్త:





మండలంలోని ముర్రేడు బ్రిడ్జిపై శనివారం తెల్లవారు జామున గుర్తుతెలియని డీసీఎం వ్యాను ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న డ్రైవరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణ పరిధిలోని ప్యూన్ బస్తికి చెందిన సుమో జాన్ (50) సంవత్సరాలు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్ గా జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. సుమోజాన్ పట్టణ పరిధిలో అందరికీ సుపరిచితుడు. డ్రైవింగ్ మీద మక్కువ ఎక్కువగా కావడంతో కార్లు.ఆటోలు నడపడం తనకు ఫ్యాషన్ గా చేసుకున్నాడు. శనివారము తెల్లవారు జామున జాన్ కిరాయి దింపడం కోసం లక్ష్మీదేవి పల్లి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ముర్రేడు బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని డీసీఎం వ్యాను ఢీకొట్టడంతో జాన్ ఆటో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం రోజు జాన్ పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులు. స్నేహితులు. శోకసముద్రంలో మునిగిపోయారు. పుట్టినరోజు నే జాన్ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కాలనీవాసులు తీవ్ర దిబ్బందుకి గురయ్యారు. జాన్ కు భార్య. ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాదంపై లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డీసీఎం వ్యాన్ వెతికే పనిలో ఉన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కల్లూరు, జూలై 19, ప్రభాతవార్త:



కల్లూరు మండలం పెద్ద కోరు కొండి గ్రామానికి చెందిన కోమటి లాజరు (35) మే నెల 12వ తేదీన చిన్న కోరుకొండి పెద్ద కోరు కొండి మధ్య పెట్రోల్ బంకు సమీపంలో రాత్రి సమయంలో గేద అడ్డు తగిలి ప్రమాదానికి గురికావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు .వైద్యం పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. అతని మృతి పట్ల మండల పరిధిలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అతని భౌతిక దేహం ను సందర్శించి నివాళులర్పించారు. అతను గ్రామంలో యువజన సంఘాల సమస్యలు పరిష్కారం నిర్వహణ పై ప్రముఖ పాత్ర వహించారు. అతని మృతితో ఎస్సీ కాలనీలో విషాదఛాయలు పాల్గొన్నాయి.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు

పినపాక, ప్రభాతవార్త, జూలై 19:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పుణ్యమా అని దొడ్డిదారిన అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ లతో తరలిస్తున్న కొంతమంది వ్యక్తులపై నిఘా పెట్టిన ఇ బయ్యారం పోలీసులు శనివారం అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశారు.ప్రతి రోజు అధికారుల కన్నుగప్పి దొడ్డిదారిన ఇసుకను అక్రమార్కులు పెద వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో కొందరు అక్రమార్కులు వాణిజ్య సంస్థలకు, బి టి పి ఎస్ కు ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో పట్టుబడ్డ ట్రాక్టర్లను ఏడూళ్ళ బయ్యారం పిఎస్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఖాతాదారుల డబ్బుతో మేనేజర్ జల్సాలు..

**- వారి ప్రమేయం లేకుండానే డబ్బులు బదిలీ..**

**- వెలుగు చూస్తున్న సిబ్బంది లీలలు..**

**- ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో అక్రమాలు..**

**ఇల్లందు టౌన్, జూలై 19, ప్రభాతవార్త:**

అదో ప్రైవేట్ బ్యాంక్.. దానికో మేనేజర్.. ఈ మధ్యనే పట్టణ నడిబొడ్డున ఏర్పాటుచేసిన ఈ బ్యాంక్ లో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఖాతాదారులకు తెలియకుండానే లావాదేవీలు జరుగుతూ వారి ఖాతాలో నుండి డబ్బులు యదేచ్ఛగా బదిలీ అవుతున్నాయని బాధితులు మొత్తుకుంటున్నారు. పట్టణానికి చెందిన అశోక్ బొల్లి అనే వ్యక్తికి సంబంధించిన డబ్బులు ఈ విధంగానే బదిలీ కావడంతో ఈ భాగోతం వెలుగులోకి వచ్చింది. అయితే ఒక్క అశోక్ దే కాదు. అనేకమంది ఖాతాలనుండి వారి డబ్బులు మాయమవుతున్నాయి. ఎవరికైనా చెప్తే ఏం నష్టం జరుగుతుందోనని ఎవరికి చెప్పకుండా తీవ్రంగా మదన పడుతున్నారు.




**- అమాయకత్వమే ఆసరాగా...**

ఇల్లందు ప్రాంతంలో ఎక్కువగా ఏజెన్సీ వాసులు ఉండడం, బ్యాంకు లావాదేలపై సరైన అవగాహన లేకపోవడంతో ఈ ప్రైవేట్ బ్యాంకు మేనేజర్ కు వరంగా మారింది. ఎవరు కూడా తమ అకౌంట్లో ఉన్న డబ్బులు గురించి గానీ, లావాదేవీల తీరుపై కానీ తెలుసుకోలేని పరిస్థితి. తమ ఖాతాలో డబ్బులు తగ్గిపోయాయని కొంతమంది గుర్తించినప్పటికీ కారణాలు తెలుసుకోలేక, ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకున్న ఆ ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కలిసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ జల్సాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే గాక చిన్న చిన్న రుణాల కోసం బ్యాంకుకు వస్తున్న వారిని కూడా ఇక్కడి సిబ్బంది వేధిస్తున్నారని తెలుస్తుంది. చేతులు తడపనిదే పనిగాని పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. మార్టేజ్ రుణాలు ఇవ్వడానికి కూడా కమిషన్లు వసూలు చేయడంతో పాటు అర్థం అర్థం లేని అదనపు చార్జీలు విధించడం బ్యాంక్ లో నిత్య కృత్యంగా మారిందని వాపోతున్నారు. బ్యాంక్ లో దాచుకుంటే సురక్షితంగా ఉంటాయి అనుకున్నాం కానీ ఈ విధమైన అక్రమాలు జరుగుతాయని ఊహించలేకపోతున్నాం అంటున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ పై ప్రజలకున్న నమ్మకం ఇలాంటి ఘటనలతో పూర్తిగా విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మేనేజర్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఆర్.బి.ఐ స్పందించాలి..**

ఖాతాదారులను నట్టేట ముంచుతున్న ప్రైవేట్ బ్యాంక్ సిబ్బంది వ్యవహార తీరుపై తక్షణమే ఆర్బిఐ అధికారులు స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈ సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి మేనేజర్ తో పాటు అక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని తమ సొమ్మును తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకతను పెంచాల్సిన అవసరం ఉందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ జిల్లా మహాసభలు

**- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వా**

**- హాజరైన శాసనసభ్యులు, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బ్నాగ హేమంతరావు**

**- జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న 600 మంది ప్రతినిధులు**

**- అరుణమయంగా కా: పోటు ప్రసాద్ మహాసభ ప్రాంగణం**

**మధిర జూలై 19 ప్రభాతవార్త :**

సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ అరుణ పతాకాన్ని జాతీయ సమితి సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. జిల్లా నలుమూలల నుండి 600 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు. ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, మహిళా ప్రతినిధులు ఎర్ర చీరలు ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణనంగా మారింది. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభ



కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్ణాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపాన్యాసాన్ని చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టారు. సభ ప్రారంభానికి ముందు అధ్యక్ష వర్గం తీర్మాణాల కమిటీ మహాసభల స్టీరింగ్ కమిటి అర్హతల కమిటి మినిట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినిధుల ఆమోదాన్ని తీసుకున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న సభల్లో తొలిరోజు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయి. వివిధ మండలాలు, పట్టణ బాధ్యులు కార్యదర్శి నివేదికపై చర్చల్లో పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్ణాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల్లో వైభవంగా బోనాల పండుగ

**అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):**

తెలంగాణ సంస్క ృతి సప్రదాయాలకు ప్రతీకైనా బోనాల పండుగను అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాల్లో శనివారం ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. రాష్ట్రం పండుగగా గుర్తింపుయైన బోనాల పండుగను ప్రతి ఏటా ఆషాడ మాసంలో మహిళలు ఆసక్తిగా నిర్వహించుకుంటారనే విషయం పాఠకులకు విధితమే. తెలంగాణ ప్రాంత ప్రజలకు





ప్రాముఖ్యమైన బోనాల పండుగను పురస్కరించుకుని కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు కొత్త కుండల్లో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విద్యార్థులతో కలిసి బోనాలు సమర్పించారు. ముఖ్యంగా విద్యార్థినిలు ప్రదర్శించిన మహంకాళీ రూపం పలువురుని ఆకర్షించింది.

## లైన్స్ క్లబ్‌కు దానం చేసిన "అంజయ్య నేత్రాలు"




**సత్తుపల్లి జూలై 19 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారుపేట గ్రామానికి చెందిన దొంతు అంజయ్య(72) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అంజయ్యకు భార్య కుమారుడు కుమార్తె సంతానం. పట్టణంలో అందరితో కలవడిగా తిరుగుతూ మంచితనంగా ఉండే అంజయ్య అకస్మాత్తుగా చనిపోవడంతో పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంజయ్య నేత్రాలను కుటుంబీకులు లైన్స్ క్లబ్ సత్తుపల్లి వారికి దానంగా అందజేసి కంటి చూపు లేని వారికి అంజయ్య కళ్ళ ద్వారా ఈ సమాజాన్ని చూడాలని అందజేశారు.

# బాలింత మృతి

**పినపాక, ప్రభాత వార్త, జూలై 19:**

మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన దర్రాజు దుర్గ (28 ) అనే బాలింత శనివారం మృతి చెందింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దర్రాజు దుర్గ ఎప్పటి లాగానే శుక్రవారం రాత్రి నిద్రపోయిందని, శనివారం తెల్లవారుజామున నిద్రలేచే సరికి మంచలోనే దుర్గ చనిపోయి ఉన్నట్లు మృతురాలి భర్త ప్రవీణ్,బంధువులు తెలిపారు.ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మృతురాలికి మూడు నెలల బాబు ఉన్నాడు.

# విద్యార్థినిలు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**- గురుకులంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం లో డాక్టర్ మట్టా దయానంద్**

**పెనుబల్లి, జులై 19, ప్రభాతవార్త :**



విద్యార్థినిలు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు. శనివారం అడవి మల్లెల ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాల లో ఫ్రెషర్స్ డే సెలెబ్రేషన్స్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థినిలతో కలిసి మధ్యాహ భోజన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మట్టా దయానంద్ గురుకుల పాఠశాల చిన్నారుల ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి రోజు వారి ఆహార భోజనం గురించి, హాస్టల్ భద్రత గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చదువు అన్న, చదువుకునే వారు అన్న నాకు చాలా ఇష్టం అని ఈ సత్తుపల్లి నియోజకవర్గం విద్య కు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 40 డైట్ చార్జీలు, 55 రూపాయలు వున్న కాస్మోటిక్ చార్జీలు 175 రూపాయలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో మన సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో సంతోషంగా వున్నారు అని తెలిపారు. హాస్టల్స్ లో వసతి ఏర్పాట్లు, భోజనం, పరిశుభ్రత, మంచి చదువు కాంగ్రెస్ ప్రభుత్వానికి అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అ డవి మల్లెల ప్రిన్సిపాల్ విజయకుమారి, ఏఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, మాధవ రెడ్డి, కొల్లి రాజా, ఆనంద్ రావు, కిషోర్ పోతురాజు,రమేష్, జీవన్, మాధవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ఆర్‌కేటి స్కూల్లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు

- భక్తి శ్రద్ధలతో బోనమెత్తిన చిన్నారులు
- అమ్మవారి వేషధారణతో చిన్నారి శాన్వి సహోజ్
- నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న పోతురాజులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ

**కొత్తగూడెం టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేధరబస్తి ఎస్ఆర్‌కెటి స్కూల్ లో ఘనంగా ఆషాడ బోనాల సంబరాలు నిర్వహించడం జరిగింది .చిన్నతనం నుండే విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో మేదర బస్తి ఎస్సార్ కే టి స్కూల్లో చిన్నారులచే దుర్గమ్మ తల్లికి ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్కేజీ ,యూకేజీ మొదలు ప్రీమియం తరగతుల విద్యార్థులు తాము ఆరోగ్యంగా ఉండాలి,చదువులు బాగా రావాలని అమ్మ వారికి బోనమెత్తారు. మట్టి కుండల్లో నైవేద్యాన్ని ఉంచి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించారు.




ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ హాజరయ్యారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు డైరెక్టర్లు ఘనంగా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ బొకేతో స్వాగతం పలికి బోనాలు ఎత్తుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్దకు స్కూల్ యజమానులతో కలిసి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జంట నగరాలైన హైదరాబాద్ సికింద్రాబాద్ లలో బోనాల జాతర అత్యంత పవిత్రంగా జరుగుతుందని అదేవిధంగా ఆషాడ మాసం ఊరురా జరుపుకునే సాంప్రదాయ పండుగ బోనాల పండుగ అని అన్నారు. కొత్తగూడెంలో ఎస్ ఆర్ కె టి స్కూల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు అని పేర్కొన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అలాంటి రైతుకు పంటలు బాగా పండి సంతోషంగా జీవించేలా చల్లగా చూడమ్మా అంటూ అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి వేషాధారణలో చిన్నారి శాన్వి సహోజ్, నృత్య ప్రదర్శనలో పోతురాజులు ఆకర్షణీయంగా నిలిచారు. నర్సరీ నుండి మొదలుకొని పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు టీచర్లు అందరూ కలిసి సంతోషంగా నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాపు సీతాలక్ష్మీని ఎస్ ఆర్ కే టి ప్రధానోపాధ్యారాలు డైరెక్టర్లు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేధార్ బస్తి ఎస్సార్ కే టి స్కూల్ డైరెక్టర్స్ కోట్ల రామరాజు, గుగులోత్ హతీరామ్, ప్రిన్సిపాల్ స్వర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

**కొత్తగూడెం టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం క్లబ్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగినది. ఈ కార్యశాలలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా చేసుకుని పనిచేయాల్సిందిగా దిశా నిర్దేశం చేసారు. గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పథకాలను ప్రచార హస్త్రంగా వినియోగించుకొని, ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ ముందు కెళ్లాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వపు 420 వాగ్దానాలతో ప్రజలను



మోసం చేస్తూన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేయటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యశాలలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీవీకే మనోహర్, జంపన సీతారామరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, కుంజా ధర్మ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు విద్య సాగర్, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బోనమెత్తిన చిన్నారులు...

- సెయింట్ జోసెఫ్‌లో ఘనంగా బోనాల సంబురాలు
- అలరించిన చిన్నారుల వేషధారణలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 17 – ప్రభాతవార్త:**







తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఆషాడమాస బోనాల జాతర వేడుకలను ముందస్తుగా శనివారం అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో అంబరాన్నంటేలా బోనాల జాతర సంబురాలు ఘనంగా జరిగాయి. ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు ప్రత్యేక వేషధారణలో పాఠశాలకు రావడంతో చూడముచ్చటగా అనిపించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి రావడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ఆవరణ అంతా తోరణాలతో అలంకరించారు. చిన్నారుల ఆటపాటలతో, వారి చిట్టిచిట్టి చేతులతో బోనమెత్తుకొని రావడంతో అందరి చూపును ఆకట్టుకునేలా అనిపించారు. గ్రామదేవతలు, పోతురాజుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి చిన్నారులను అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జేరో మియాస్, బ్రదర్ దయాబాన్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# లక్కినేని వెంకటసుబ్బమ్మ మృతికి సంతాపం

**కొత్తగూడెం టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**



ప్రముఖ సీనియర్ న్యాయవాది లక్కినేని వెంకట దుర్గారావు మాతృమూర్తి మృతి పట్ల మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ సంతాపంతెలిపారు. భద్రాచలంలోని వారి స్వగృహానికి వెళ్లి వెంకటసుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొత్తగూడెం ప్రముఖ సీనియర్ న్యాయవాది లక్కినేని వెంకట దుర్గారావు మాతృమూర్తి లక్కినేని వెంకట సుబ్బమ్మ (బేబీ) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి వెంకటసుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, అమన్ పాల్గొన్నారు.

# ఈ నెల 23న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 17 – ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభిమన్యు, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి ప్రణయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జె గణేష్ ప్రకటించారు. కొత్తగూడెం పట్టణం కార్యాలయం లో శనివారం పి డి యస్ యూ ఆధ్వర్యంలో పి డి యస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ నరేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని,ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తో ఉందని తెలిపారు.పెండింగ్ స్కాలర్ షిప్ ల జాప్యం తో పాటు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మోలిక సదుపాయాలు కల్పించ కుండా నిధులు కేటాయించ కుండా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యకుండా విద్యార్థుల జీవితాలతోప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు.విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.బంద్ విజయవంతానికి విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని వారు కోరారు.ఈ సమావేశంలో పి డి యస్ యూ నాయకులు మహేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్,సంజయ్ పి డి యస్ యూ నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## యురియాకు బదులు నానో యురియా వాడాలి...

**- వ్యవసాయ సంచాలకులు రవికుమార్**

**- రైతులకు నానో యూరియా ప్రాముఖ్యతతో పాటు ఉపయోగాలు వివరించిన అధికారులు**

**- ఆరోగ్యవంతమైన పంటలకై రైతులకు పలు సూచనలు**

**అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని స్థానిక రైతు వ్యవసాయ క్షేత్రంను వ్యవసాయ అధికారులు శనివారం సందర్శించారు. పంటలపై నానో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటల్లో ఆశించే దోమల నియంత్రణకు, కలుపు నివారణకు, పంటల్లో జీవ ఎరువుగాను ఉపయోగపడే అజోల్లాను వరి పొలాల్లో వదిలారు. రైతులతో



మాట్లాడుతూ ఘన రూపంలో ఉండే యూరియాకు నానో యూరియాకు ఉన్న వ్యత్యాసాలను అధికారులు వివరించారు.నానో యురియా ప్రాముఖ్యతతో పాటు రైతులకు కల్గే ఉపయోగాలను తెలిపారు. నానో యూరియాను పంటవేసిన 30 రోజులకు మొదటిధఫాగా.45 రోజులు తర్వాత రెండోవ దఫాగా వాడుకోవాలని. సూర్యరశ్మి తక్కువగా ఉన్న సమయాల్లో పిచికారి చేసుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి రవికుమార్, వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి జి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, మన గ్రోమోర్ స్టోర్ మేనేజర్ సాయి రోహిత్, రైతులు అల్లూరి శ్రీనివాస్, నాగసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా ముందస్తు బోనాల జాతర

**లక్ష్మీదేవిపల్లి, జూలై 17 – ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ఆషాడమాసం బోనాల జాతర ముందస్తు వేడుకలను శనివారం నిర్వహించారు. పోతురాజుల వేషధారణ, శివసత్తుల పూనకాలతో బోనాలు నెత్తిన మోస్తూ సంప్రదాయ దుస్తులలో చిన్నారులు భక్తిశ్రద్దలతో అమ్మవారిని కొనియాడుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ మూర్తి, వి.శ్రీనివాస్‌సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, పాల్గొన్నారు.



## 23న పాఠశాలలు, జూనియర్ కళాశాల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయండి

**ములకలపల్లి, జూలై 19 ప్రభాతవార్త:**

23న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోహిల్ కోరారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రాష్ట్రంలో గురుకుల పాఠశాలకు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో గురుకుల పాఠశాలను నిర్వహిస్తున్నారని రాష్ట్రంలో గురుకుల పాఠశాలకు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను




తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మెటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగం సంస్థలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత బస్ పాసులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్, రంజిత్, మహేష్, శశి చందర్, అనిల్, కార్తీక్,చందు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రిక హరిప్రియను సన్మానించిన నాయకులు

**- ఉన్నత విద్యకు ఆర్థిక సాయం చేస్తామని హామీ**

**అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):**

వైద్య విద్యలో ప్రవేశం పొందిన కంచు హరిప్రియ కు కురుమ సంఘం స్థానిక నాయకులు అభినందనలు తెలియజేసి సన్మానించారు.అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన కంచు వెంకటేశ్వరావు,వెంకటకుమారి దంపతుల కుమార్తె హరిప్రియ.నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2334వ ర్యాంకు సాధించిన వార్త ను వార్త దినపత్రికలో గురువారం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే.కురుమ కులస్తుడు వెంకటేశ్వరరావు స్వగృహం కు సంఘ నాయకులు శనివారం విచ్చేసి.విద్యార్థిని హరిప్రియను అభినందించి. శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని...హరిప్రియ నిరూపించిందని కొనిఆడారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులుతో



మాట్లాడి విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందేలా చేస్తామని. విద్యార్థిని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.పల్లెలో సరస్వతి పుత్రులు చాలామంది ఉన్నారని .రానున్న రోజుల్లో సమాజ సేవలో నిలుస్తారని.ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాల్లో అన్నపురెడ్డిపల్లి మండలం నుండి కంచు హరిప్రియ వైద్యురాలుగా గ్రామానికి తిరిగి వచ్చి. ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని హర్షం వ్యక్తపరిచారు.సన్మాన కార్యక్రమంలో భారత రాంబాబు,బన్నె చెన్నారావు,ఆయుర్వేద వైద్యుడు కంచు రామకృష్ణ,గౌర వెంకట కృష్ణయ్య,వెంకటేశ్వరావు,చేగూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలను సందర్శించిన ఎంపీడీవో కావూరి మహాలక్ష్మీ

**అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలను మండల ప్రజా పరిషత్ అధికారిణి కావూరి మహాలక్ష్మి శనివారం సందర్శించారు. మండలంలోని నర్సాపురం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణలను పరిశీలించి.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ళు బేస్మెంట్స్‌ను పూర్తి చేసుకున్న నాలుగురు లబ్ధిదారులకు వారి ఖాతాల్లో నగదు జమైందని



తెలియజేశారు.మిగిలిన వారు కూడా త్వరగా ఇళ్ళు నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి పాషా,పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.




## ఐటిడిఏ మ్యూజియంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు చిత్రీకరణ

**- ఆదివాసి కుల దైవ దేవుడి మందిరాలను సందర్శించిన ఐటిడిఏ పీఓ రాహుల్**


**ఆళ్లపల్లి జూలై 19 ప్రబాతవార్త:**



ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కట్టుబాటులను తరతరాలవారికి గుర్తు ఉండేలా భద్రాచలంలో ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసుల మ్యూజియంలో ఆదివాసుల సంస్క ృతి సాంప్రదాయాలు వారి గోత్రాలు ఇలవేల్పుల చరిత్రను ప్రతిబింబించేలా మ్యూజియంలో చిత్రీకరించడానికి ఐటీడీఏ పీవో రాహుల్ శనివారం మర్కోడు గ్రామ శివారిలో పెద్దూరు నడిమిగూడెం గ్రామాలలో కులదైవమైన దేవుళ్లకు కుల పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవత పూజలు నిర్వహించి కొమరం వారి విలువేల్పు ఆయన రెక్కల రామక్క దేవుని జీవిత చరిత్రను పాయం వారి దేవుని జీవిత చరిత్రను గోత్రాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ని ట్రైబల్ మ్యూజియంలో గతంలో కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని అంగులతో ఆదివాసుల సంస్క ృతి సాంప్రదాయాలను ఆచారాలు కట్టుబాట్లు పండగలకు ఉపయోగించిన పనిముట్లు వారి జీవన విధానం ఆదివాసీ ఇల్లు వారు వాడేఎడ్ల బండ్లు వేటకు ఉపయోగించే వస్తువులు వాళ్లు వేసే వేషధారణ తరతరాల వారి జీవిత చిత్రీకరణ కళ్ళకు కట్టినట్లు కనపడేలా ఈ మ్యూజియంలో పొందుపరచడం జరుగుతుందని వారన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్క ృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులను యాత్రికులు చూడటానికి ఎంతగానో ఆకట్టుకునేలా ఉంటుందని ముందు తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు. మారుమూల గ్రామాలలో ఉన్న అన్ని తెగల గిరిజన వారిని ఒక బృందం రూపకంగా పంపి సంస్క ృతి సంప్రదాయాలు సేకరించడం జరుగుతుందని వీటిని ఒక పుస్తక రూపంలో ముద్రించి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఆవిష్కరించి మ్యూజియంలో ప్రదర్శించడం జరుగుతుందని వారు అన్నారు. ఆ మ్యూజియంలో రకరకాల సంబంధించినటువంటి చిన్నపిల్లలకు ఆడుకునేందుకు ఆటలకు బోటింగ్ వాలీబాల్ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేస్తున్నామని మ్యూజియంలో చిత్రీకరించిన చూడటానికి వచ్చే యాత్రికుల కు రుచికరమైన ఆహారాన్ని అందుబాటులో ఉంచుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏ టి డి ఓ రాధమ్మ మ్యూజియం ఇన్చార్జ్ వీరస్వామి తెగల ఆదివాసి గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డ్ అందుతుంది: ఎమ్మెల్యే జారె

**ములకలపల్లి, జులై 19 ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు అందుతుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తహశీల్దార్ గన్యా అధ్యక్షతన నిర్వహించిన నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తుందని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,అమర్నాధ్, గాదె తిరుపతి రెడ్డి,కారం సుధీర్ కుమార్,మంగపతి,కరుటూరి కృష్ణ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు బాధవత్ భద్రు,సత్యవతి మండల నాయకులులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేసిన బాణా ఫౌండేషన్ చైర్మన్ ఆవుల భాస్కర్ రెడ్డి

- ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి కూడా ఆర్థికంగా వెనక పడకూడదనే లక్ష్యంతో ఈ స్కాలర్షిప్ పంపిణీ
- ప్రతి ఒక్క విద్యార్థి చదువులో ప్రతిభ కనపరిచి ఉన్నత శిఖరాలను చేరాలి
- అనేది బాణా ఫౌండేషన్ లక్ష్యం
- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదివే
- ఫార్మర్, శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ కడారి వీరారెడ్డి



ప్రభాతవార్త ముదిగొండ:

ముదిగొండ విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేది చదువు మాత్రమేనని ఫార్మర్,కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ కడారి వీరారెడ్డి అన్నారు.ప్రతి ఏడాదిలో స్కాలర్షిప్ల పంపిణీలో భాగంగా ఆవుల అమ్మిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బాణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గండ్లూరి కిషన్ రావు కళావేదికలో పది,ఇంటర్మీడియట్, డిగ్రీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన మండలంలోని 15 పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను చెక్కులు 89 మందికి రూ 11 లక్షలు శనివారం ఆయన అందజేశారు.ఈసందర్భంగా బాణా ఫౌండేషన్ చైర్మన్ ఆవుల భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కడారి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.చదువు అనే సముద్రంలో విద్యార్థులు ఈది ఆణిముత్యాలుగా తయారు కావాలన్నారు.ఉపాధ్యాయులు విద్యలో రాణించే వారిని ప్రోత్సహిస్తూ,చదువులో వెనకబడిన వారిని పట్ల శ్రద్ధ చూపాలన్నారు.చదువులో విద్యార్థులను రత్నాలు,వజ్రాలుగా సానబట్టి ప్రయోజకులను చేయాలన్నారు.విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనలో ముందుకెళ్లాలన్నారు.ప్రతి మనిషికి జీవితంలో ఉన్నతమైన ఆలోచనలు కలిగిన స్వభావాన్ని అలవర్చుకోవాలన్నారు.చదువుతోనే సమాజంలో గౌరవం,ఉన్నత విలువలు,వ్యక్తిత్వం ఏర్పడతాయన్నారు.ఒక అబ్దుల్ కలాం,సరోజినీ నాయుడు స్ఫూర్తితో చదువుకొని సమాజానికి ఉపయోగపడాలన్నారు.మనిషి చరిత్రను సృష్టించాలన్నారు.రాళ్లు,రప్పలను శిల్పాలుగా తయారు చేసే శిల్పులలా ఉపాధ్యాయులు విద్యార్థులను చెక్కి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా చేయాలన్నారు.ప్రతి విద్యార్థి చిన్నతనం నుండి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో చదువుకోవాలన్నారు.ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేస్తున్న బాణా ఫౌండేషన్ చైర్మన్ ఆవుల భాస్కర్ రెడ్డిని మాజీ వైస్ ఛాన్సర్ కడారి వీరారెడ్డి అభినందించారు. ఆవుల భరత్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి ఏ1 ఆధారిత విద్య ఉండాలన్నారు.గత ఐదు సంవత్సరాల నుండి బాణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వతరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సహిస్తూ ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున స్కాలర్షిప్లను పంపిణీ చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో తాహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట రామిరెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల రమలక్ష్మారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ లు పంద్రకోల రాంబాబు,చింతకాయల రామారావు,గ్రామ పెద్దలు వట్టికూటి వెంకటేశ్వర్లు, పాలవాయి పాండురంగారావు,వత్సవాయి సైదులు,ఉన్నం పూర్ణచంద్రరావు,గుండు వెంకట్, భూక్య ధర్మానాయక్,లక్ష్మీ ప్రసాద్,ఎం వెంకట్, ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు తోపాటు,వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థిని, విద్యార్థులు,తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# మండల పరిధిలో ఆళ్లపాడు గ్రామంలో పత్తి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

బోనకల్, ప్రభాతవార్త:



ఈ క్షేత్ర పరిశీలనలో భాగంగా పత్తి పంటలో వడలు తెగులును మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ గుర్తించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పత్తి పంటలో వడలు తెగులు అనేది సాధారణంగా మండలంలో అక్కడక్కడ కనిపిస్తుంది. వడలు తెగులు నివారణకు కొన్ని యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దీనిని సమర్థవంతంగా అరికట్టవచ్చు. ముందుగా తెగులు సోకిన పత్తి మొక్కలను పీకి పత్తి పంటకు దూరంగా వేయాలి, అదేవిధంగా కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రాములు, లీటర్ నీటికి కలిపి ఆ మిశ్రమాన్ని మొక్క మొదలు భాగం తడిచే విధంగా వేసుకోవాలి. 13.0.45(పొటాషియం నైట్రేట్) వంటి సూక్ష్మ పోషకం 5 గ్రాములు, లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతర కృషి వంటి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా వేరు వ్యవస్థకు గాలి ప్రసరణ జరగడం వలన వడలు తెగులు అరికట్టవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బంధం రజిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని ప్రశ్నించే కమ్యూనిస్టు లేకుండా చేయడం ఎవరి తరం కాదు

- అప్పుల పేరుతో హామీలు అమలు జాప్యం చేస్తే ఉద్యమ పోరాటాలకు సిద్ధం
- ప్రజల పక్షాన మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలి
- స్థానిక ఎన్నికల్లో పొత్తు కుదరకు ఉంటే ఒంటరి పోరుకు సిద్ధం
- సిపిఐ జిల్లా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు





మధిర జూలై 19 ప్రభాతవార్త :

బిజెపి నేతలు వారి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలను ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని ఈ క్రమంలో మావోయిస్టులను తుదముట్టిస్తామని కేంద్రమంత్రి హోం మంత్రి అమిత్ షా లాంటివారు ప్రగల్బాలు పలుకుతున్నారని ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ప్రారంభమైన సిపిఐ పార్టీ జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, బిజెపి నాయకులకు కమ్యూనిస్టులు అంటే భయమని ఎరుపును చూస్తే జంకుతున్నారని అన్నారు. ఒక్క కమ్యూనిస్టును తుడిచిపెడితే వంద మంది పుట్టుకొస్తారని, విప్లవకారులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం విశ్వవ్యాప్తమైనదని ప్రపంచంలోని అనేక దేశాల్లో కమ్యూనిజం పాలన అమలవుతున్నదని అన్నారు. కమ్యూనిస్టులకు ప్రజాభ్యుదయం సమాజ మార్పు ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దేశంలో బూర్జువా నాయకుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు పోరాటాలు చేసిన నేపథ్యంలోనే అనేక చట్టాలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు అప్పుల సాకు చూపి జాప్యం చేస్తే ఉద్యమ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని కూనంనేని హెచ్చరించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్ఫూర్తిగా అప్పుల నుండి బయటపడే మార్గాలను ప్రభుత్వం అన్వేషించాలని, సంక్షేమ అభివృద్ధి విషయాలలో ప్రభుత్వం నాన్చవేత ధోరణి అవలంబించవద్దన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజల పక్షాన కమ్యూనిస్టులు ఉన్నారని ప్రజల్లో ఆ నమ్మకం మరింత బలపడుతున్నదని అన్నారు. ప్రజల పక్షాన బహుముఖ పోరాటాలకు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యం కావలసిన అవసరం ఉన్నదని కూనంనేని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో తమ బలానికి అనుకూలంగా పొత్తులు కుదిరితే కలిసి పోటీ చేస్తామని లేకుంటే ఒంటరిగానైనా ప్రజల పక్షాన బరిలోకి దిగి సత్తా చాటుతామని అన్నారు. ఓటమి తర్వాత అనేకమంది నాయకులు ప్రత్యామ్నాయ దారులు వెతుక్కుంటున్నారని ఆకోవ లోనే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ప్రయాణం చేస్తున్నదని ఆయన అన్నారు. మహాసభలకు హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ స్వాతంత్రానంతరం అనేక చారిత్రాత్మక పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వం వహించిందని అన్నారు. నాడు సంపూర్ణ స్వాతంత్రానికి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చినది జాతీయ పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు మాత్రమే ప్రజలకు హక్కులను సాధించి పెడతాయని అన్నారు. జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, యంగల ఆనందరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, ఎస్ కే జానిమీయ, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు సిద్ధినేని కర్ణకుమార్ ఆహ్వాన సంఘం బాధ్యులు కర్నాటి రామ్మోహన్రావు, బెజవాడ రవిబాబు, ఎం ఏ రహీం, ఊట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమ

బోనకల్, ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మండలం లో గ్రామాలలో జరుగుతున్న ఫీవర్ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏఎన్ఎం నెలలో 25 బ్లడ్ స్మియర్ లు తీయాలని సూచించారు. అనంతరం ఎం ఎఫ్ రిజిస్టర్ ను, ల్యాబ్ టెక్నీషియన్ రికార్డు లను పరిశీలించారు. ప్రతి గ్రామంలో డ్రై డే కార్యక్రమాలు జరిపి డెంగీ, చికున్ గునియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరీక్షలకు కావలసిన కిట్స్ ను ఎప్పటికపుడు ఇండెంట్ పెట్టుకుంటూ కొరత లేకుండా చూడాలని సూచించారు. గ్రామాలలో 0 40 సం. ల ఎస్టి జనాభా వారికి సికెల్ సెల్ పరీక్షలు చేయాలన్నారు. సికెల్ సెల్ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ద్వారా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి, ఏ ఎం ఓ వెంకట్రావు యాదవ్, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, ఎపిడెమిక్ సెల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, మలేరియా ల్యాబ్ టెక్నీషియన్ యాకూబ్, నర్సింగ్ ఆఫీసర్స్ రమాదేవి, అనూష, ఫార్మసిస్ట్ రాధా లత, సీనియర్ అసిస్టెంట్ అహమ్మద్ బేగం, ఏఎన్ఎం సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శాకంబరి ఉత్సవాలు

మధిర జూలై 19 ప్రభాతవార్త:



మధిరలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు శాకంబరి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం మహిళా భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం నుంచి శ్రీ వాసవి అమ్మవారికి సారె కార్యక్రమంతో ఊరేంపుగా వచ్చి వాసవి అమ్మవారికి సమర్పించి అమ్మవారి కి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాకాంబరి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# పీహెచ్‌సీల పనితీరు అభినందనీయం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఏజెన్సీ ఏరియాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులలో పనిచేయుచున్న వైద్యాధికారులు, సిబ్బంది కార్యక్రమాల నిర్వహణ పనితీరు చాలా బాగుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి ఏజెన్సీ ఏరియాలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న సి హెచ్సి ల పనితీరుపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం,పాల్వంచ, చర్ల, మణుగూరు, ఇల్లందు, బూర్గంపాడు, అశ్వరావుపేట సి హెచ్ సి లలో అన్ని రకాల వైద్య పరీక్షలకు డాక్టర్ల నియామకం జరిగిందని అందులో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది పనితీరు చాలా బాగుందని, ఏజెన్సీ ఏరియాలో అన్ని డిసీజులకు సంబంధించిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వైద్య పరీక్షలు చేయడం వలన చాలావరకు గ్రామాలలో వ్యాధుల తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. పీహెచ్సీ లలో మరియు సిహెచ్ సి లలో డయాలసిస్ ట్రీట్మెంట్ తో పాటు నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని, ప్రతిరోజు ఓపికి సంబంధించిన పేషెంట్ల వివరాలు తప్పనిసరిగా రికార్డులలో పొందుపరచాలని అన్నారు. ఈ మూడు నెలలు మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరింత జాగ్రత్తలు వహించాలని, అలాగే వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. త్వరలో చర్ల సిహెచ్ లో కొత్తగా ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తప్పకుండా రావాలని డి సి హెచ్ ఎస్ రవిబాబు పిఓను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ, ఆర్ ఎం ఓ సంతోష్, నర్సింగ్ పర్యవేక్షకురాలు యశోదా రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం రూపకల్పనలో పీవో చొరవ అభినందనీయం

**-గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల, పిఎంహెచ్ హాస్టల్ హెచ్ఎం సావిత్రి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



పాత తరం గిరిజన సంస్కృతి వారి కట్టుబాట్లు నేటి బాలబాలికలు తెలుసుకొని ఆచరించే విధంగా మ్యూజియం రూపొందించడం చాలా సంతోషంగా ఉందని మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లుగిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు పి ఎం హెచ్ హాస్టల్ హెచ్ఎం సావిత్రి అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 425 మంది మరియు 20 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడం మరియు వాటి యొక్క చరిత్ర ప్రదర్శించడం విద్యార్థినీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, సరిత,పిడి వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు మ్యూజియం నిర్వహకులు మాధవి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు పరిమితిమించిన వైద్యం చేస్తే చర్యలు తప్పవు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం పీహెచ్‌సి పరిధిలో లక్ష్మీనగరం గ్రామంలో వున్న ఆర్ఎంపీలను మరియు రక్తపరీక్ష కేంద్రా లను డా.రుక్మాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం చేశారు. ఆర్ఎంపీలు మితిమీరిన వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,సీజన్లో వచ్చే జ్వరాలకు రోగుల నుంచి రక్త పరీక్షల పేరున దోపిడీ చేస్తే అలాంటి రక్త పరీక్ష కేంద్రాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ ప్లేట్లెట్స్ తదితర పరీక్షలు పిహెచ్సిలో అందుబాటులో ఉన్నాయని దగ్గర్లో వున్నా పిహెచ్సి లకు పంపించమని చెప్పారు. అధిక మోతాదు లో స్టెరయిడ్స్ గాని యాంటీబయటిక్ ఇంజక్షన్స్ గాని సెలైన్స్ పెట్టడం గాని చేయవద్దని హెచ్చరించారు. తనిఖీకు వచ్చినప్పుడు ఎటువంటి పర్మిషన్ లేకుండా ఆర్ఎంపీ కేంద్రాలు కానీ, రక్తపరీక్ష కేంద్రాలు వున్నా యెడల సీజ్ చేయటం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ గంగాధర్ గౌడ్, ధర్మయ్య పాల్గొన్నారు.



## దరఖాస్తు ఆహ్వానం

**బూర్గంపహాడ్, జూలై 20, ప్రభాతవార్త:**

బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో అతిధి అధ్యాపక పోస్ట్ సివిక్స్ పార్ట్ 1 బోధించుటకు అధ్యాపకులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ సుశీల శనివారం ఓ ప్రకటనలు తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్ జిరాక్స్, పీజీ బీఈడీ సివిక్స్ సబ్జెక్టులో ఉత్తీసులై ఉండాలని అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్ని కులముల కు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చుని ఆమె పేర్కొన్నారు. 2025 26 సంవత్సరానికి మాత్రమే అతిథి అధ్యాపక లుగా పని చేయాల్సి వస్తుందని అన్నారు. దరఖాస్తులు తమ కళాశాలలో 20వ తేదీ నుండి 22వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మాత్రమే స్వీకరిస్తామని ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులను మెరిట్ లిస్టు ద్వారా లేక డెమో ద్వారా వారిని సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఆసక్తికర అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోండి

**-న్యాయవాది పరిటాల సంతోష్**

**చర్ల, జూలై 19, ప్రభాతవార్త :**

విద్యార్దులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ అన్నారు. హైదరాబాద్ కు చెందిన హైకోర్టు న్యాయవాది జగన్ రెడ్డి తన స్నేహితుడు చర్లకు చెందిన సంతోష్ కుమార్ ద్వారా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయం విద్యార్థులకు పాద రక్షణలను పంపించారు. శనివారం విద్యార్ది నిలయంలో జరిగిన కార్యక్రమంలో సంతోష్ కుమార్ విద్యార్దులకు పాదరక్షలను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గ్రామాలకు చెందిన చిన్నారులు కొమరం భీం విద్యార్ది నిలయంలో ఉంటూ విద్యనభ్యసించడం అబినందనీయమన్నారు. వనవాసీ విద్యార్దులంటే క్రమశిక్షణకు మారుపేరని, వారి క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. సంస్కృత శ్లోకాలను వీరు చెబుతున్న తీరు అద్భుతమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్దుల గురించి తన క్లాస్ మెట్, హైకోర్టు న్యాయవాది జగన్ రెడ్డికి తెలియచేసానని, ఆయన స్పందించి పాద రక్షలను పంపించినట్లు వెల్లడించారు. విద్యార్దులు ఇదే విదంగా విద్యనభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవడం ద్వారా వనవాసీ సంస్ద, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఇటువంటి అణిముత్యాల వంటి విద్యార్దులను ప్రోత్సహించవలసిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ గొంది శోభన్‌బాబు, నిలయ ఉపాద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.






## ద్రాక్షారామంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమ జిల్లా ద్రాక్షారామ ంలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వర ఆలయం సమీపంలో ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం నందు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంగా ఘనంగా జరిగింది. ప్రచార రథం ద్వారా ద్రాక్షారామం చేరుకున్న ప్రచార మూర్తులకు అక్కడి వాసులు నీరాజనాలు పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీ సీతారాముల పరిణయం కన్నుల పండువగా సాగింది. కళ్యాణ తంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. అర్చకస్వాముల మంత్రోచ్చరణలకు భక్తజనులు తన్మయత్వంతో పులకరించిపోయారు.



## పగిలిన మిషన్ భగీరథ పైపులైన్‌కు వెంటనే మరమ్మత్తులు చేయాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని రాజుపేట, ఎమ్మెల్యే కాలనీ, భూదేవి నగర్ కాలనీ, ట్రైబల్ ఎంప్లాయిస్ కాలనీ లకు గత నాలుగు రోజులుగా గోదావరి మంచినీళ్ల సరఫరా ఆగిపోయిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే గోదావరి నీరు అందించాలని కోరుతూ గ్రామపంచాయతీ అధికారులకు సిపిఎం స్థానిక ఏరియా కమిటీ శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. చర్ల రోడ్డులో గ్రామపంచాయతీ అధికారులు నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం సందర్భంగా మిషన్ భగీరథ మెయిన్ పైపులైను పగిలిపోవడంతో గత నాలుగు రోజులుగా రాజుపేట పరిసర ప్రాంత 4 కాలనీలకు గోదావరి మంచినీరు సరఫరా ఆగిపోయిందని తక్షణమే పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైనుకు మరమ్మత్తులు చేసి గోదావరి మంచినీరు అందించాలని అధికారులను కోరారు. ఇట్టి విషయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడగగా గ్రామపంచాయతీ వారు మెటీరియల్ అందిస్తే తక్షణమే మరమ్మతులు చేపడతామని తెలిపారని అందుకోసం వెంటనే గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పగిలిన పైపుకు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, శాఖ కార్యదర్శి జి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు పదివేల ఆర్థిక సహాయం

**టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) చేయూత**

ఖమ్మం జూలై 19, ప్రభాత వార్త : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్ట్ వెంపటి నాయుడుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలతో కూడిన జర్నలిస్టుల బృందం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత కొన్ని రోజులు క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి కుటుంబ సమేతంగా తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మన జ్యోతి, వి ఎన్ బి న్యూస్ ఛానల్ ఖమ్మం ప్రతినిధి వెంపటి నాయుడు తోపాటు అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా



కమిటీ స్పందించి ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జర్నలిస్టు వెంపటి నాయుడు నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు వెంపటి నాయుడుకు అందజేశారు. జర్నలిస్టు వెంపటి నాయుడు ను పరామర్శించిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కరిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నాయకులు , పుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, పానకాలరావు, గుర్రం మనోజ్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**-త్రీటౌన్ సీఐ మోహన్**

**-ఎస్ వి ఎం పాఠశాలలో మాక్ పోలింగ్**

ఖమ్మం విద్యా విభాగం జూలై 19, ప్రభాత వార్త: ఖమ్మం శ్రీనివాసనగర్ లోని ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థి సంఘ నాయకుల మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి ఒక్కరూ విద్యార్థి స్థాయినుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని,ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగి సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, సోషల్ మీడియాను పరిశీలిస్తూ ఏది మంచి ఏది చెడు తెలుసుకుంటూ, భావి భారత పౌరులుగా ఎదగాలని వారు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థుల ఎన్నికలు



నిర్వహించడం వలన భారత రాజ్యాంగంలోని ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యత తెలుస్తుందని వారు తెలిపారు. మరొక డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజం పట్ల, దేశం పట్ల, క్రియాశీలకంగా వ్యవహరించాలని, ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థి స్థాయి నుంచి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేశారు పాఠశాల డైరెక్టర్ ఉమా కిషోర్ మాట్లాడుతూ మొత్తం మూడు విభాగాలలో ఎన్నికలు నిర్వహించామనీ, సిపిఎల్, ఏఎస్పిఎల్, ఎస్పిఎల్ విభాగాలలో వారికి నచ్చిన వారిని విద్యార్థి నాయకులుగా ఎన్నుకుంటారని, ఎన్నికలు విద్యార్థి నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొనుటకు చాలా దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రసాద్, , నాగరాజు, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**ఘనంగా బోనాల సంబురాలు**

**బోనాలతోఅమ్మవారు,పోతురాజులు వేషధారణతో కనువిందు**

ఖమ్మం విద్యా విభాగం జూలై 19 ప్రభాత వార్త:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హోరెత్తాయి. బోనలను సంప్రదాయకరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి,పోతురాజు వేషధారణలతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తులలో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ఇండ్లలలో బోనాలు తయారు చేసుకొని వచ్చిన విద్యార్థినిలు పురవీధుల్లో సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి వేషధారణలతో, పోతురాజు వేషధారణలతో విద్యార్థినీ విద్యార్థులు ఈ ఊరేగింపులో అగ్ర భాగాన ఉండి కనువిందు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహారాలతో మహోన్నత స్థానం ఉందన్నారు. మారుమూల పల్లె నుంచి నగరం వరకు బోనాల సంబురాలు అంతట హోరు ఎత్తుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణిలో ఘనంగా బోనాల సంబురాలు

ఖమ్మం విద్యా విభాగం జూలై 19, ప్రభాత వార్త:



ఆషాఢ మాసం బోనాల సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో శోభాయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు పండుగ విశిష్టమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని విద్యార్థులకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ము స్రఫా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









# మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ఖమ్మం కార్పొరేషన్ జూలై 19 వార్త :



ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, కమిషనర్ అభిషేక్ అగస్త్య సూచనల మేరకు వ్యాస రచన పోటీలు శనివారం నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 16 లో ఉన్న తెలంగాణ మైనారిటీ స్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం ,"పర్యావరణ మార్పులు వంటి అంశాలపై విద్యార్థులు వ్యాసరచనలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గారు పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# న్యూఇరాలో బోనాల పండుగ సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం జూలై 19 ప్రభాత వార్త: న్యూఇరా పాఠశాలలో ఆషాడ మాసంలో జరుపుకునే గ్రామదేవతకు సమర్పించే బోనాల పండుగను పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషధారణతో, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలే మనిషి నడవడికి తార్కాణం అని ఉద్ఘాటించారు. ఈ పండుగలోని ఔనత్యాన్ని వివరిస్తూ ఇందులో శాస్త్రపరమైన, ఆరోగ్యపరమైన అనేక అంశాలను వివరించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా బోనం ఎత్తుకోవడం, అందరు ఈ పండుగను భక్తి, శ్రద్ధలతో జరుపుకోవడం గమనార్హం అని పేర్కొన్నారు.



# ప్రజావాణి రద్దు

ఖమ్మం కార్పొరేషన్ జూలై 19 ప్రభాత వార్త : బోనాల పండగ సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాస్ అఖిల్**

**పినపాక ప్రభాతవార్త జూలై 19:**




రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జులై 23 న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్ కోరారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు 20 నెలలు కావస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను ఇప్పటికి విడుదల చేయలేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచాలని చదువుకునే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా చర్ప ఓంకార్,బానోత్ లతశ్రీ,నూనె శ్రీనికితన్,సంతుకూరి హర్షిత లను కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు. సమావేశంలో రేగుళ్ళ హరీష్,బోడ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.




# డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**



మణుగూరు పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం స్వయంశక్తి సంఘాలు తయారుచేసి విక్రయిస్తున్న డ్వాక్రా ఉత్పత్తులను ప్రదర్శించారు. ప్రత్యేక స్టాల్ ఏర్పాటుచేసి పలురకాల చేతి ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించారు. ఈ ప్రదర్శనలో జూట్‌బ్యాగ్స్, మేదరి వస్తువులు, చేనేత వస్త్రాలు, హెర్బల్‌ఆయిల్స్, సబ్బులు, పచ్చళ్లు, సమోసాలు, అల్లికలు, లిప్రాన్‌వర్క్‌తో తయారుచేసిన మెమోంటోలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు మండలం ఎన్టీఆర్‌నగర్‌లో రూ.12లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడీభవనానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గోరింటాకు పోటీలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బంగ్లాస్ కాలనీలో ఉత్సాహంగా గోరింటాకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సేవాప్రెసిడెంట్ దుర్గం సుమతి పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆషాడమాసం సందర్భంగా పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులోభాగంగానే ఈ సంవత్సరం గోరింటాకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్సాహంగా లేడీస్‌క్లబ్ సభ్యులు పాల్గొనడం అభినందనీయమని, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌సెక్రెటరీ కవిత, కరుణ, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రజాభవన్ నందు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారునికి రూ.1లక్షా 10వేల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ప్రతికార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండాలి**

**- సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశంలో**

**పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**




అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాహిత పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం పీవీకాలనీలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతికార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 14పంచాయతీలు, 11ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ స్థానాన్ని గెలుచుకోవాలన్నారు. ప్రతికార్యకర్త గెలుపేలక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎటువంటి భేదాభిప్రాయాలున్నా పక్కనబెట్టి సమన్వయంతో పనిచేస్తేనే విజయంసాధిస్తామన్నారు. కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు సముచితస్థానం కల్పిస్తామని కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక నియోజకవర్గ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూరపాటి సౌజన్య, గుండగాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలి

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**



ప్రజాసమస్యలను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. ఆయన శనివారం జయశంకర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిగ్రామంలో అనేకసమస్యలు నెలకొన్నాయని, సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారన్నారు. ప్రతిగ్రామంలో వీధిలైట్లు లేవని, అంతర్గతరోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తున్నాయని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటాలు చేస్తుందని, సీపీఐబలోపేతం కోసం కార్యకర్తలు పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, వేర్పుల నరేష్, కొత్తపల్లి సీతారాములు, సర్వేశ్వరరావు, ఆదినారాయణ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 19 ః**



సింగరేణి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసాచారికి ఆత్మీయసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిల సురేష్, సింగు శ్రీనివాసరావు, శోభన్, అబ్దుల్ రవూఫ్, గట్టయ్య, షాబుద్దీన్, అమీనుద్దీన్, అశోక్, యాకూబ్‌పాష, రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం, పెన్షన్ పని గంటల పెంపు రద్దుకై పోరాడుదాం: టియుసిఐ

ఇల్లందు అర్బన్, జూలై 19 ప్రభాతవార్త :




కాంట్రాక్ట్ కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ 26,000, పెన్షన్ అమలు పని గంటల పెంపు రద్దుకై టు యు సి ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే సూర్యం, ఎస్ ఎల్ పద్మ పిలుపు శుక్రవ్నార టి యు సి ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఎల్లన్న భవనంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే సూర్యం శీలి పద్మ మాట్లాడుతుతెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గ పరిస్థితి దిగజారే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను ధరల పెరుగుదలతో సమానంగా పెంచలేదు కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా అప్రజాస్వామ్య పాలన కొనసాగించింది, కార్మిక డిమాండ్స్ ను ఖతార్ చేయలేదు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ టైం స్కేల్ విధానాన్ని తీవ్రంగా దుయ్యపట్టి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ నెరవేర్చలేదు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికులను ఉద్యోగులను అన్యాయం చేసిందంటూ గగ్గోలు పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్మికులకు అనేక హామీలను ఇచ్చింది ప్రభుత్వ సంస్థల్లో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు వేతనాల పెంపుదల చేస్తామని తీసుకువచ్చి వేతనాల పెంపుదల చేస్తామని హామీ ఇచ్చింది సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పూనుకుంటానని కనీస వేతనాల జీవోలను సవరిస్తానని ప్రకటించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చెయ్యి చూయించింది. పైగా 18 నెలల తర్వాత కార్మిక శాఖ మంత్రిని నియమించింది. కార్మిక శాఖ మంత్రి నియమించిన కార్మిక శాఖ అధికారులకు ఎటువంటి అధికారాలు లేని శాఖగా ఉందని కనీసం ఫ్యాక్టరీలలో షాపులలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను కూడా పర్యవేక్షణ లేకుండా ఉన్నదని ఈ శాఖ అధికారులకు వ్యాపార వర్గాలకు యజమానులకు లొంగకుండా నిజాయితీగా పని చేయాలని దీనిలో భాగమే హైదరాబాదులోని శిగాచి ఫార్మా కంపెనీలో వందలాది మంది కార్మికులు చనిపోతే ఈనాటి వరకు కూడా ఎంతమంది చనిపోయింది లేదు . దీన్నిబట్టి కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ బయటపడు తుందని వారు విమర్శించారు. కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 31న కలెక్టర్ గారి కార్యాలయం ముందు ధర్నా జరిగే ప్రదర్శనను జయప్రదం కోసం జిల్లాలో 20 నుండి 28 వరకు దశల వారి ప్రచార కార్యక్రమాన్ని కార్మికుల సమస్యల పట్ల పరిష్కారం కోసం రాష్ట్రంలో జూలై 31న జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నాను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సహాయ కార్యదర్శి నుపా భాస్కర్ ఉపాధ్యక్షులు గోనెల రమేష్ వై గోపాలరావు, కోశాధికారి పాయం వెంకన్న, మణుగూరు టేకులపల్లి గుండాల ఇల్లందు ఏరియా కార్యదర్శులు, మల్లెల వెంకటేశ్వర్లు కొమరం శాంతయ్య జరుపుల సుందర్, బి మల్సూర్, వేముల గురునాథం శేషయ్య మిట్టపల్లి రాజేందర్ వేల్పుల రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్..

- తక్షణమే యూరియా అందించాలి..
- నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు టౌన్, జూలై 19, ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియాను అందుబాటులో ఉంచకపోవడంతో రైతులు నిండా మునుముతున్నారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మండిపడ్డారు. శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్రంతో చర్చించి యూరియా తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు. అనేకసార్లు ఢిల్లీ వెళ్లినప్పటికీ రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచలేకపోయారని విమర్శించారు. ఒక ఎకరాకు నాలుగు బస్తాల యూరియా కంటే ఎక్కువ అందిస్తే సస్పెండ్ చేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమని ఎద్దేవ చేశారు. ఒక్క ఏడాదిన్నర కాలంలోనే రైతులకు ఎరువుల కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందిని చూస్తుంటే 1975 వ, సంవత్సరంలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన గుర్తుకు వస్తుందన్నారు. కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారన్నారు. గంటల తరబడి లైన్లో నిలబడలేక చెప్పులు, ఆధార్ కార్డులు పంచుతున్నారని తెలిపారు. నాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ముందుగానే రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేవారని గుర్తు చేశారు. ఎప్పటికైనా తెలంగాణ రైతులు, ప్రజల పక్షాన నిలబడే ప్రభుత్వం, పార్టీ ఏదైనా ఉందంటే అది గులాబీ జెండా, కెసిఆర్ మాత్రమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు అవసరమైన యూరియాను యుద్ధ ప్రాతిపదికన తెప్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి, యువజన సంఘంల ప్రదర్శన

ఇల్లందు అర్బన్, జూలై 19 ప్రభాతవార్త :




స్థానిక ఇల్లందు పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్, అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ ప్రధాన డిమాండ్లతో పట్టణంలో విద్యార్థి, యువకులతో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, ఎస్ కె షాహిద్, మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైచిలుకు స్కాలర్షిప్లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని, రాజీవ్ యువ వికాసాన్ని వెంటనే అమలు చేయాలని లేదా కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు, రాష్ట్రంలో స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్,లేకపోవడంతో గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, ఈరోజు ప్రైవేట్ కళాశాలలో కూడా స్కాలర్షిప్ లేకపోవడంతో దాదాపు రాష్ట్రంలో జూనియర్ కాలేజ్ నుంచి ఇంజనీరింగ్ వరకు 400లకు పైగా కళాశాలలు మూతపడ్డాయని ఇదే కొనసాగితే సామాన్య మధ్య తరగతి విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని, అదే ఉపాధిగా భావించే చిన్న తరహా ప్రైవేట్ కాలేజి లో చదవాల్సి వస్తే ఫీజు రీయింబర్స్మెంట్ తో సంబంధం లేకుండా విద్యార్థులు సొంతంగా ఫీజులు చెల్లించుకుంటూ చదవాల్సిన పరిస్థితి నెలకొందని ఈ పరిస్థితి మారాలని రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లోపు 50 శాతం స్కాలర్షిప్లను ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అనిల్ యాదవ్ పట్టణ కార్యదర్శి ఈర్ల రవి టౌన్ వైస్ ప్రెసిడెంట్ రాకేష్ ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్వేష్, శివ.. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు..

కొత్తగూడెం/ఇల్లందు అర్బన్, జులై 19, ప్రభాతవార్త:



ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అరుదైన కాన్పు జరిగింది. మొదటి కాన్పులో ఆపరేషన్ అయిన మహిళాకు ప్రభుత్వ వైద్యురాలు, సిబ్బంది నార్మల్ డెలివరీ చేశారు. కరకగూడెం మండలం మద్దెలగూడెంకు చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లయిన ఇల్లందు మండలం సుదిమళ్లకు వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. చీమల లావణ్యను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండండి మగ బిడ్డకు పురుడు పోశారు. అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు, వైద్య సిబ్బంది చొరవ చూపడంతో హర్షాతిరేకాలు వ్యక్తమోతున్నాయి. సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారని, ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయిన కూడా రెండో కాన్పు సుఖప్రసవం (నార్మల్ డెలివరీ) చేసి తమ సత్తా చాటారు. నిబద్ధతతో చొరవ తీసుకోని నార్మల్ డెలివరీకి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ ఆఫీసర్ అనూష ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు అభినందించారు.

## జూనియర్ కాలేజీలో యోగ..

ఇల్లందు టౌన్, జూలై 19, ప్రభాతవార్త:

ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ, ధ్యానంపై శనివారం శిక్షణ ఇచ్చారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి దురాలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యోగ, ధ్యానం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. మానసిక ప్రశాంతత ఉండి విద్యపై శ్రద్ధ పెడతారని తెలిపారు. తద్వారా మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి ప్రసాద్ బాబు, ప్రోగ్రాం అధికారి తోర్తి జాన్, అధ్యాపకులు సోమేశ్వర రావు, ఉమాశంకర్, శైలజ, జగదీశ్వర్, వీరభద్రం, రఘు, లక్ష్మణరావు, జగన్, వేణుగోపాల్, రజిని, వెంకటేశ్వరరావు, ఉషాశ్రీ, కవిత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: కమిషనర్

ఇల్లందు అర్బన్, జులై 19, ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కోరారు. శనివారం పట్టణంలోని సీతారామ టాకీస్ వద్ద గల స్ట్రీట్ వెండింగ్ జోన్ లో మహిళా సంఘాల చే తయారు చేయబడిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధారపడి బ్రతకకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నది అన్నారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ నాగయ్య, నాసర్, నాగమణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# జిమ్ సంతోష్‌ను అభినందించిన జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్

**కొత్తగూడెం టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**

ప్రాణదార ట్రస్ట్ అధ్యక్షుడు స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ జిమ్ సంతోష్, రెస్క్యూ సభ్యుడు ముజఫర్ శనివారం లక్ష్మీదేవిపల్లిలోని జిల్లా అటవీ కార్యాలయంలో డిఎఫ్ఓ కిష్ట గౌడ్‌ను కలిశారు. కొత్తగూడెం ప్రాంతంలో పట్టిన పలు పాములను తీసుకెళ్లి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ... జనావాసాల్లోకి వచ్చిన పాములను ఎంతగానో శ్రమించి పట్టి ప్రజలను ఆదుకోవడమే కాకుండా వారికి పర్యావర్ణణ గురించి పాముల గురించి అవగాహన కల్పిస్తున్న సంతోష్ మరియు స్నేక్ రెస్క్యూ సభ్యులను డిఎఫ్ఓ ప్రత్యేకంగా అభినందించారు. వారికి త్వరలోనే స్నేక్ రెస్క్యూ పరికరాలు ఏర్పాటు చేస్తామని, అటవీ




శాఖలో పనిచేస్తున్న వాచర్లు బౌన్సర్ల లో ఆసక్తి కలిగిన వారికి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గృహహింస చట్టంపై అవగాహన అవసరం

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్

**కొత్తగూడెం లీగల్, జూలై 17 – ప్రభాతవార్త:**

గృహం చట్టం పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. రాజేందర్ అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ గ్రామం తిప్పనపల్లి, చంద్రుగొండ మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ మహిళల పట్ల నిత్యం ఏదో ఒక చోట అఘాత్యాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల వారు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని అన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండ గ్రామ పెద్దలు, యువకులు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన




కల్పించాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం నల్సా న్యాఢిల్లీ వారు ప్రవేశపెట్టిన ఆశ స్కీమ్ లో భాగంగా న్యాయమూర్తి ఇంటింటికి కరపత్రాలు పంచుతూ మరియు బాల్య వివాహ నిర్మూలన స్టిక్కర్లను ఇంటి డోర్ లకు అంటించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు మహమ్మద్ సాదిక్ పాషా, సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు డాఖిఖి.వి. రమాదేవి, డిసిపివో యన్.ఐ.సి. ఆదురి శేషు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ బానోత్ సందీప్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ జి. భవాని, టిం ఇండియా ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చంద్రుగోండ మండల అధ్యక్షుడు నాసిర్, స్టేన్నాపాల్గొన్నారు.

# గ్రీన్ మిషన్ ఇండియా ప్రోగ్రాం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 17 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం జరిగింది. దానిలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం ని నిర్వహించారు ఈ ప్రోగ్రాం ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ ఆఫీసర్ నర్మద గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పిల్లలకు మొక్కలు నాటడం వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల చేత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ నాగరాజు గారు ప్రిన్సిపల్ అనిల్ గారు డీన్ రామ బ్రహ్మంగారు మరియుఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిల్లలు




వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలకు చెట్లు నాటడం వాటి యొక్క ప్రయోజనాలు ప్రాముఖ్యత పిల్లలకు తెలుస్తాయని తల్లిదండ్రులు తెలియజేశారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

**పాల్వంచ టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**



పాల్వంచ డివిజన్ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 100 రోజుల కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని వార్డులో ఉన్న మహిళా సమాఖ్యల నుండి తయారుచేసిన పోషకాలు కలిగి ఉన్నటువంటి పదార్థాలను విక్రయించినారు. పట్టణంలో మహిళా సమాఖ్యలను ఆర్థికంగా బలోపేతం చేయుటకు ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ యొక్క వేదిక ద్వారా ఇతర మహిళా



సంఘాలు కూడా ముందుకు వచ్చి వారి యొక్క ఉత్పత్తులను అధిక లాభాలతో విక్రయించుటకు అవకాశం కల్పించడమైనది. ఈ యొక్క ఫుడ్ ఫెస్టివల్ ప్రాంగణం గౌరవ మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేష్, చంద్రశేఖర్ బాబు, డివిజన్ ఇన్చార్జి వై. ఉపేందర్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ డి. బుజ్జి బి. సుగుణ లక్ష్మీ,,లలిత, అమ్మ దీవెన పట్టణ సమాఖ్య అధ్యక్షులు వారి కార్యవర్గం. టీ ఎల్ ఎఫ్ ఆర్ పి సునీత, పెద్ద సంఖ్యలో మహిళా సంఘం సభ్యులు మరియు ఆర్పీలు పాల్గొన్నారు

# ఘనంగా బోనాల సంబురాలు

**పాల్వంచ టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**



జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల (అభ్యుదయ హైస్కూల్) నందు బోనాల ఉత్సవాలుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం.రమ బోనాల పండుగ యొక్క విశిష్టతను విద్యార్థినులకు



వివరించారు. అనంతరం విద్యార్థినులు ఉపాధ్యాయులు బోనమెత్తి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలలక్ష్మీ, సత్యవాణి,యశోధ, లావణ్య, రాధాకృష్ణ,కవితా జయలక్ష్మి, లక్ష్మీ,సుధా,సరళా, మాధవి,సరోజ, సత్యనారాయణ, సునీత,పద్మ, అనురాధ,విజయాబాయి తదితరులు పాల్గొన్నారు.




# పరామర్శ

**దమ్మపేట రూరల్ జూలై 19 ప్రభాతవార్త :**



భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు జనగామ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా యుగంధర్ శనివారం పరామర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి కోలుకోని ప్రజా క్షేత్రంలోకి త్వరగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# ఇంటింటికి కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**కల్లూరు, జులై 19, ప్రభాతవార్త:**



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కల్లూరు మండలంలోని కొత్త నారాయణపురం, శ్రీరాంపురం, కప్పలబంధం రోడ్డు, గోపాలకుంట గ్రామాలలో కళ్యాణలక్ష్మి చెక్కులు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి, కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, టౌన్ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, పెద్దబోయిన శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగా, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, సోషల్ మీడియా మూకర విజయరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐజేయు మహాసభను జయప్రదం చేయండి

**కల్లూరు, జులై 19, ప్రభాతవార్త**

ఈ నెల 24న వైరా మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్ లో సాగే టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె ఖాదర్ బాబా కోరారు. శనివారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహతలీ, ప్రధాన కార్యదర్శి కే,రామనారాయణతో సహా పలువురు మంత్రులు పాల్గొన్నట్లుగా తెలిపారు.. జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ పలు తీర్మానాలు ప్రవేశపెట్టే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పత్రికా విలేకరులు ఎండి మున్నా, ధర్నాశి బాలరాజు, ఉబ్బన బాబురావు, ఎండి అబ్బాస్, కాగితాల రామారావు, మల్లేశ్వరరావు, వినుకొండ శీను, జినుగు వెంకటరత్నం, కొత్తపల్లి నాగబాబు, శ్రీనివాసరావు, కల్లూరు మండల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## 24న జరిగే టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి..

**- కొణిజర్ల మండల కేంద్రంలో ర్యాలీ ప్రదర్శన చేపట్టిన జర్నలిస్టులు**

**కొణిజర్ల జూలై 19 ప్రభాతవార్త:**

టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాలుగో మహాసభలను, ఖమ్మం జిల్లా,వైరా నియోజకవర్గ కేంద్రమైన వైరా పట్టణంలో ఈనెల 24న జరగనున్న సందర్భంగా, ఇట్టి మహాసభలు జయప్రదం కోరుతూ మండల కేంద్రమైన కొనిజర్లలో,బస్వాపురం క్రాస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం నుండి, మండల పరిషత్తు కార్యాలయం వరకు జర్నలిస్టుల నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి సభల జయప్రదం కోసం పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐజేయూ సంఘ జిల్లా కౌన్సిల్ సభ్యులు మోటపోతుల బాబురావు హాజరై మాట్లాడుతూ,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 24వ తేదీన వైరా పట్టణంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలోని శబరి గార్డెన్లో టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాలుగో మహాసభ జరగనున్న విషయాన్ని తెలియజేశారు.ఈ సభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప




ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరాత్ అలీ, రామ్ నారాయణ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు,ఏనుగు వెంకటేశ్వరరావు, యూనియన్ రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్న సందర్భంగా ఈ మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పగడాల మధు,తుమ్మలపల్లి మంగపతి రావునవీన్, ముత్తనబోయిన శ్రీనివాసరావు,పాపగంటి నాగేశ్వరరావు,కొర్ల కంటి రవికుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## విజయ విద్యార్థులకు ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగాలు

**కొణిజర్ల జూలై 19 ప్రభాతవార్త:**

మండల పరిధిలో స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారు ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ని నాలుగో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ ని మూడు రౌండ్లలో నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో వివిధ గ్రూపులకు చెందిన 35 మంది విద్యార్థులు ఏఐ ఇన్స్పైర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ప్లేస్మెంట్ సాధించారు. అలాగే ఈ విద్యా సంవత్సరానికి ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థులలో 150 మందికి పైగా కాగ్నిజన్ట్, టీసీఎస్, ఎక్సలర్, ఇన్ఫోసిస్, క్వెస్పైడర్స్, సివైఈ టెక్నాలజీ , ఏఐ ఇన్స్పై ప్రయివేటు లిమిటెడ్ మొదలగు సంస్థలలో ప్లేస్మెంట్స్ సాధించారని. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఆయేషా తరణం కళాశాలలో ఆన్ క్యాంపస్ డ్రైవ్ ని నిర్వహించటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి.చిన్నయ్య, ప్లేస్ మెంట్ సాదించిన విద్యార్థులను అభినందించారు. ఉద్యోగ అవకాశం




కల్పించినందుకు విద్యార్థుల తరపున కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ పి.విజయలక్ష్మి ఉద్యోగం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. బి.టెక్ చివరి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులలో తొంబై శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని. వారిని అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి.చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఆయేషా తరుణం, డీన్ డాక్టర్. డి. శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్. ఫరీద్ బాబా, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి, న్యాయమైన సమస్యలను పరిష్కరించని ఎడల సమ్మె నిర్వహిస్తాం: టీజీ టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు**

**కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం లో శనివారం టీజీ టీటీఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమో దు కార్యక్రమాన్ని నిర్వహిం చారు.సంఘం బలోపేతం కార్యక్రమంలో భాగంగా కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైన క్యాంపె యిన్ మండల పరిధిలోని అన్ని పాఠశాలలో నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లా వత్ లక్ష్మణ్ నాయక్,తెలంగా ణ రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ రామారావు పాల్గొని ప్రసంగిం చారు.ఏజెన్సీలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.ఉపాధ్యాయులకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాల ని,ఏజెన్సీ




ప్రాంతంలో ఉపా ధ్యాయుల న్యాయపరమైన కోరికలను తీర్చాలని,ప్రభు త్వం స్పందించకపోతే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అజ్మీరా బన్సీలాల్, గౌరవ అధ్యక్షులు సపావట్ కిషన్, బాబురావు, రాములు, హరిలాల్, టంకు, కామేపల్లి మండల అధ్యక్షులు దేవుల,ప్రధాన కార్యదర్శి బావు సింగ్, నాగన్న, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం టి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలు పాటించాలిటి: యస్యుటిఎఫ్

**కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:**

మిగులు ఉపాధ్యాయులను కొరత ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు విషయంలో అధికారులు డియస్సి ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ కోరారు. కామేపల్లిలో శనివారం జరిగిన సంఘ మండల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిం చారు.ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్,బదిలీలు చేపట్టాలని,పెండింగ్ బిల్లులు,డిఏ లు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్,పీఇటీ పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండ లఅధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన



కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు యం.రవి, మండల నాయకులు వెంకన్న, సైదులు, నరసింహారావు, రమణ, శేషయ్య, రాము, దివ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## తల్లాడలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**తల్లాడ, జూలై 19, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రమైన తల్లాడలో శనివారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజల మద్దతు పొందుతున్న రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో అనేక బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, గోవిందు శ్రీను, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, గణేశుల రవి, కృష్ణారావు, వారాల అజయ్, జమాల్, భూక్యా అంజయ్య, గంటల వెంకటాచారి, మొక్కా బసవయ్య, అమర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఉన్న దారికి మరమ్మత్తులు

**తల్లాడ, జులై 19, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గూడూరు రోడ్ నుండి వాగులోకి వెళ్ళే దారిలో బాగా చెత్త, కంప బాగా పెరిగి కనీసం నడవడానికి కూడా దారి లేకుండా రైతులు వెళ్ళటానికి, బట్టలు ఉతకడానికి వెళ్ళే వారికి బాగా ఇబ్బంది అవుతున్న తరుణంలో గ్రామ పెద్ద కళ్యాణపు వెంకటయ్య దృష్టికి పోవడంతో శనివారం పది ట్రక్కుల మట్టి తోలించి, ట్రాక్టర్‌ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, కపీర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్స్



**కారేపల్లి జూలై 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లి కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల యందు ఇంటర్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు ఈ నెల 22వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని స్పెషల్ అధికారిని ఝాన్సీ సౌజన్య అన్నారు. కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు 8 సీట్లు బైపీసీ లో 8 సీట్లు తెలుగు ఇంగ్లీష్ మీడియంలో ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ప్రవేశం కోసం అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# విశ్వశాంతిలో బోనాలు వేడుకలు...

**- వివిధ వేషధారణలతో బోనం ఎత్తుకున్న మహిళలు...**

*సత్తుపల్లి జూలై 19 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రాంతంలో ఆషాడ మాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం ఎత్తి తమ మొక్కులు తీర్చుకుంటూ వస్తుంటారు. బోనం అనగా భోజనం అని అర్థం. దేవునికి సమర్పించే నైవేద్యంగా దీనిని భావిస్తారు. తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాలు పండుగను శనివారం విశ్వశాంతి ప్లే స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థులు కలిసి నిర్వహించారు. బోనాలు కుండలను పసుపు, కుంకుమ, వేప రెమ్మలతో అలంకరించారు. పూజలు అనంతరం విద్యార్థులు



పోతురాజు, పోలేరమ్మ, మారెమ్మ, అంకాలమ్మ వేషధారణలో నెత్తిన బోనాలు పెట్టుకుని, వేప రెమ్మలు చేతపట్టి బోనాల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు.

# కెసిఆర్, కేటీఆర్, దిష్టిబొమ్మలు దగ్ధం...

**- సత్తుపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు కన్నెర్ర**

*సత్తుపల్లి జూలై 19 ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం ఖమ్మం పర్యటనకు వచ్చి రాష్ట్రంలో పారదర్శక, ప్రజా రంజిక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, జిల్లా కు చెందిన మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లపై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల



ఆదేశాలు మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం హాజరై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను మండల కేంద్రాల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సత్తుపల్లి ఏంసూరు పెనుబల్లి కల్లూరు తల్లాడ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు నాయకులు హాజరై తండ్రి కొడుకులు దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి రింగ్ సెంటర్ వద్ద ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమలపాషా, పింగళి శామ్యూల్, హాజరై కెసిఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కెసిఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసే సమయంలో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది.

# ప్రజల సొమ్ము దోచుకుని దాచుకున్నారు...

**- సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే సహించం...**

**- కేటీఆర్‌ని...హెచ్చరించిన ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి జూలై 19 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకమైన పాలన అందిస్తూ ప్రజలు మెచ్చుకుంటుంటే ఓర్వలేక అధికారం పోయిందని మతిభ్రమించి, పరామర్శల పేరుతో ఖమ్మం వచ్చి ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి మీద ఇష్టాను సారంగా పిచ్చిపిచ్చిగా మాట్లాడటం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ తీవ్రంగా ఖండించారు. జనరల్ ఎన్నికలలో రాష్ట్రంలో మీ పాలన మాకొద్దని, ఖమ్మం జిల్లా ప్రజలు సైతంమీ పాలన మాకొద్దని మిమ్మల్ని చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోబెడితే ఏ ముఖం పెట్టుకొని ఖమ్మం వచ్చి తలెత్తుకొని మాట్లాడుతున్నావు కేటీఆర్, నీ భాష నీ విధానం మార్చుకోకపోతే ఈసారి మా కార్యకర్తలు ఖమ్మం గుమ్మం తొక్కనివ్వరని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ హెచ్చరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాజీ మంత్రి కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అను చిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు . పదేళ్లు పాలన చేయాలని ప్రజలు ఎన్నుకుంటే కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారని, ఈ పదేళ్లలో ప్రజలకు చేయాల్సి న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గాలికి వదిలేసి ప్రజల్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకున్నారు తప్ప అభివృద్ధి శూన్యం అని ఆమె ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణన్ని అప్పుల రాష్ట్రంగా చేసి ఇచ్చారని, ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ తాము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను



నెరవేరుస్తూ అప్పులు మయంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సక్కదిద్దుతు ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్, వారి కుటుంబం పదేళ్ల క్రితం ఉన్న ఆస్తులు నేటి ఆస్తులు పోల్చి చూస్తే ప్రజలకు తెలుస్తుందని ఆమె గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేనటువంటి పథకాలు పేదలకు ఉచితంగా సన్నబియ్యం, రైతులకు సన్నాలువరికి కింటాకు 500 రూపాయలు బోనస్, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ పాలనలో ప్రజలకు అందిస్తూ ఉంటే, చూస్తూ ఓర్వలేక కేటీఆర్ మతి భ్రమించి అవాకులు చవాకులు మాట్లాడటం, దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఎమ్మెల్యే రాఘమై దయానంద్ ఆరోపించారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ భాష, పింగళి శామ్యూల్, అలవాల కరుణాకర్, తదితరులు అన్నారు.

# కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

*పెనుబల్లి, జులై 19, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో పర్యటించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనుచిత వ్యాఖ్యలను పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వీఎమ్ బంజర్ రింగ్ సెంటర్లో కెటిఆర్ దిష్టిబొమ్మని దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ఓర్వలేక కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి, మంత్రులపై మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు చేసిన అభివృద్ధి కళ్ళుండి చూడలేని కబోదిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను ఎమ్మెల్యేలను విమర్శించే హక్కు లేదని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విసుగెత్తి తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఓడించిన సంగతి మరిచిపోయి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరోసారి నోరు జారితే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సహించదని ఇంతకంటే తీవ్ర ప్రణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, రాజపోయిన కోటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే నా... మజాకా...

**- మార్నింగ్ వాకులో ప్రజల వద్దకు పాలన...**

**- ఎక్కడ సమస్యలు అక్కడే పరిష్కారం...**

*సత్తుపల్లి జూలై 19 ప్రభాతవార్త :*



ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు సహజంగా తెల్లవారిన తర్వాత వారి యొక్క కాలకృత్యాలు తీర్చుకొని ప్రజల వద్దకు వెళ్ళటం సహజంగా మనం చూస్తూనే ఉంటాం. మరి ఈ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందరికంటే భిన్నంగా తెల్లవారుజామున 5 గంటలకే మార్నింగ్ వాక్ పేరుతో ఇంటింటికి వెళ్లి వారికి ఏమి పనులు కావాలో అడిగి అక్కడక్కడ పనులు పరిష్కరించటం చెప్పుకోదగ్గ విషయం. ప్రజల వద్దకు పాలన కొనసాగిస్తున్న ఎమ్మెల్యే తీరు సత్తుపల్లి మున్సిపాలిటీ లోని అయ వీధుల్లోని ప్రజలు గతంలో తాము ఎప్పుడుఇలాంటి ఎమ్మెల్యే ని చూడలేదని చెప్పుకోవడం మరో విశేషం. మార్నింగ్ వాక్ పేరు తో ఉదయం ఐదు గంటలకే ఇంటిముందుకెళ్లిన ఎమ్మెల్యే ని చూసి నిద్రపక్క మీద నుంచే లేసి కొంతమంది బిత్తర పోతున్నారు. వాస్తవంగా ఎమ్మెల్యేని ఇంటికి పిలవాలంటే వారికి రకరకాల పనుల ఒత్తిడి తో ఖాళీ ఉండదు మనం అనుకున్నటయానికి రారు. నేడు పిలవకొండఇంటి ముందుకే ఆకస్మికంగా ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్, వారి సిబ్బంది రావడం మీకు ఏ సమస్యలు ఉన్నాయి అడిగి అయ్యే పనులు అక్కడికక్కడే పరిష్కారం చేయటం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సహజంగా మట్టా వారి కుటుంబం ప్రజలకు గత 40 ఏళ్ల నుంచి వైద్య రంగంలో సేవ చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు, ఎమ్మెల్యే కాకముందు వైద్య సేవ చేస్తూ డాక్టర్ మట్టరాగమయి ప్రజల్లో ఉండేవారు. ఆ సేవాభావమే ఎమ్మెల్యేగా డాక్టర్ మట్ట రాగమైని గెలిపించడంతో నేడు ఈ సేవ ని ప్రజలకు నూటికి నూరు శాతం చేయాలని మరింత ముందుకెళ్తున్నారు. గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ 12 వ వార్డ్, ద్వారకాపూరి కాలనీ లో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు ప్రజల వద్దకు పాలన పేరుతో ప్రజలతో మమేకమై తున్నారు. అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ లో సమస్యలు పరిష్కరిస్తున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ద్వారకాపూరి కాలనీ లో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది...చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు. కాలనీ లోని రోడ్లు, డ్రైనేజి, వీధిలైట్స్, పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు లు నేరుగా పరిశీస్తాము అని, సత్తుపల్లి మున్సిపాలిటీని తిరిగి అభివృద్ధి పదం లో నడిపిస్తాము అని ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు హామీ ఇస్తున్నారు. ఈ మార్నింగ్ వాకులో ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఏ ఈ సురేష్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మందపాటి పద్మావతి జ్యోతి, గాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, మాజీ కౌన్సిలర్స్, పలువురు నాయకులు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నానో యూరియా పిచికారీతో అనేక లాభాలు..

**- మండల ఏవో రామడుగు వాణి**

కూసుమంచి, జూలై 19 (ప్రభాతవార్త) :





నానో యూరియాతో అనేక లాభాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి రామిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరిలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40శాతం కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85శాతం వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణ కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చని, ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని, విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఏఈవో సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

**- డీఈవో స్వామిని సత్యనారాయణ వెల్లడి**

నేలకొండపల్లి జూలై 19 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్వామిని సత్యనారాయణ వెల్లడించారు. వచ్చేనెల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణి ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొనే అవకాశం ఉన్నందున శనివారం నేలకొండపల్లిలోని సింగారెడ్డి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటీరియల్స్ ఏఐ కోర్సు ను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా డిఇఓ స్వామిని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన టెక్స్ట్ బుక్స్ ,వర్క్ బుక్స్ ,నోట్ బుక్స్, యూనిఫామ్ స్టూడెంట్ డిస్ట్రిబ్యూషన్ లాగిన్ లో ఆన్లైన్ చేయాలని బేస్ లైన్ ఎగ్జాం నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలని ఆయన చెప్పారు. అలాగే, ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంఇఓ బి.చలపతిరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రమేష్, పి.కృష్ణారావు, డి.రత్నకుమారి, టి.ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాయం..!

**- వేలంపాట రోజే అధికారులకు ఝలక్..**

**- సీజ్ చేసిన ఇసుకకు రక్షణ కరువు.!!**

**- ఇసుక దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.!**

**- తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్**

తిరుమలయపాలెం, జూలై 19(ప్రభాతవార్త):



ఈనెల 15వ తారీకు మంగళవారం న రెవెన్యూ , పోలీస్ అధికారులు సీజ్ చేసిన ఇసుక డంపులు రాత్రికి రాత్రే మాయమైన సంఘటన తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మూలమల్రి తండా శివారులో చోటు చేసుకుంది. ఇసుక ట్రాక్టర్ల ఓనర్లతో ముజాహిద్ పురం గ్రామాల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, స్థానికులు ఇసుక అక్రమ రవాణాపై మంగళవారం అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సుమారు 30 ట్రక్కుల ఇసుక డంపులను సీజ్ చేసి మార్కింగ్ చేసుకున్నారు. అయితే శనివారం ఇసుక బహిరంగ వేలం పాట ఉంటుందని పాల్గొనదలచిన వారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చేసి పాల్గొనవచ్చని మండల తహసిల్దార్ ప్రకటన కూడా విడుదల చేశారు. కానీ సీజ్ చేసిన ఇసుకకు రక్షణ చర్యలు లేక రాత్రికి రాత్రి 30 ట్రాక్టర్ల ఇసుక మాయం చేశారు.

**- ఇసుక అక్రమ నిల్వ చేసింది ఎవరు ?**

అధికారులు ఎంతసేపు అక్రమంగా డంపు చేసిన ఇసుకను సీజ్ చేసేందుకు ఆసక్తి చూపించారేగాని ఇంతకూ ఇసుకను నిల్వలు చేసింది ఎవ్వరు ? అనే కోణంలో ఆలోచించడం లేదు. దీని పట్ల ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమంగా పాలేరు వాగు నుంచి ఇసుక డంపుచేసిన వాళ్లపై ఎందుకు కేసులు నమోదు చేయలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**- ఇసుక దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.!**



మండల కేంద్రంలో ముజాహిద్ పురం గ్రామ శివారులో అక్రమంగా ఏర్పాటుచేసిన రెండు ఇసుక డంపులను పోలీస్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సుమారు 30 ట్రిప్పుల ఇసుకను సీజ్ చెయ్యగా, ఆ ఇసుక డంపులను శనివారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బహిరంగంగా వేలం నిర్వహించాల్సి న ఇసుకను గుర్తు తెలయని వ్యక్తులు సుమారు ఐదు ట్రక్కుల ఇసుక మినహా మిగతా మొత్తం దొంగిలించగా, ఆ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కూచిపూడి. జగదీష్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలుపుతూ పోస్టర్ల విడుదల

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 17 - ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలుపుతూ కొత్తగూడెం మండల విద్యాధికారి డాక్టర్ ఎమ్ ప్రభు దయాళ్ పోస్టర్లను విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలిపేలా పోస్టర్లను పాఠశాల కూడళ్లలో ప్రదర్శించాలని అన్నారు. దీంతో ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాలు అందరికీ తెలిసి, పాఠశాలల పట్ల ఆకర్షితులయ్యేలా ఏర్పాటు చేశారు.




# కేశవాపురం గ్రామ రైతులకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలి.!

**- ఎస్సీకి వినతి అందించిన పార్టీ నాయకులు**

తిరుమలాయపాలెం, జూలై 19(ప్రభాతవార్త) :



అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు ఏ.ఐ.యు.కే.ఎస్ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు శనివారం కేశవపురం రైతులతో విద్యుత్ ఎస్సీ ని కలిసి అక్కడ గతంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ని కెనాల్ కు రెండు వైపులా ఏర్పాటు చేసి కెనాల్ కాంట్రాక్టు అవసరం తీరగానే ట్రాన్స్ఫార్మర్ తీసుకుపోవడం వల్ల ఈ వర్షాకాలం సీజన్ లో రైతులు పంటపొలాలు చేసే పరిస్థితిలేనందున తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని ఎస్సీ ని కోరారు. ఎస్సీ స్పందించి సీతారామ ప్రాజెక్టు కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకన్న, మండల వెంకటేశ్వర్లు, దొడ్డ రామయ్య, మరియమ్మ, వెంకటేశ్వర్లు, ఎం. ఉపేందర్, దొడ్డ కోటయ్య, ఉప్పలమ్మ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఎంతో విశిష్టమైనది

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త :




తెలంగాణలో బోనాల పండుగ ఎంతో విశిష్టమైనదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు.తెలుగు విభాగం, సాంస్కృతిక విభాగం, చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోనాల సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో బోనాల పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగది ప్రత్యేక స్థానమన్నారు. అనంతరం కళాశాల విద్యార్థినులు బోనం ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, తెలుగు విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ జూపూడి మార్గియాన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు , చరిత్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.వెంకట్ రాజమ్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్ ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆక్రమణలో ఫుట్‌పాత్‌లు

**-కన్నెతిచూడని అధికారులు**
**-ఉదాశీనత వెనుక మర్మమేమిటో ?**
**-ఐటిడిఏ పీవో ఆదేశాలు బుట్టదాఖలు**
**-ఆందోళన వ్యక్తం చేస్తున్న పాదచారులు**






**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణ ప్రధాన రహదారిలోని ఫుట్‌పాతులు ఆక్రమణలకు గురవుతున్నాయి. యద్దేశ్చగా వెల్డింగ్ సెట్టర్‌లను సైతం పటిష్టంగా ఏర్పాటు చేసుకుని వీరి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆక్రమణలు కొనసాగించవద్దనే నిబంధనలు ఉన్నా కానీ వాటిని తుంగలో తొక్కుతున్నారు. ఇంత జరుగుతున్నా ... సంబంధిత అధికారులు కన్నెత్తి చూడక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరి చీకటి ఒప్పందాలా ...? లేదంటే రాజకీయ నాయకుల ఒత్తిళ్ళ ...? మరేదైనా కారణాలు ఉన్నాయా అని యోచిస్తున్నారు.

మచ్చుకు చూసుకుంటే ఇటీవల పాతమార్కెట్ దగ్గర ప్రయాణికుల సౌకర్యార్థం ఆటో స్టాండ్ ఉండగా ... దానికి కబ్జా చేసి మరి ఒక షాపును రాత్రికి రాత్రి ఏర్పాటు చేసుకుని యద్దేశ్చగా వ్యాపారం సాగిస్తున్నారు. మంచి సెంటర్ కావడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ముందు కొంచెం స్థలాన్ని ఆక్రమించుకోగా క్రమక్రమంగా ఫుట్‌పాత్ మొత్తాన్ని ఆక్రమించుకున్నారు. దీంతో ఆటో యూనియన్ నాయకులు ఐటిడిఏ పీవో బీ.రాహుల్, గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సైతం సమర్పించారు. అనేకమంది ఆటో యూనియన్ కార్మికుల కడుపు నింపే ఆటో అడ్డాలను ఆక్రమించుకుంటున్నారని, ఒకరి స్వార్థం కోసం అంత పొట్టకొట్టడం సరికాదని మొరపెట్టుకున్నారు. వీరి వేదన విన్న ఐటిడిఏ పీవో బీ.రాహుల్ విచారణ జరిపించి ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారికి కూడా వినతిపత్రం సమర్పించారు. త్వరిత గతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో అధికారులు చర్యలు తీసుకుని న్యాయం చేస్తారని ఆశాగా ఎదురుచూస్తున్న ఆటో యూనియన్ నాయకులు అడియాశలువుతున్నాయి. ఇంత వరకు ఆ వ్యాపార సముదాయాన్ని కదిపే ప్రయత్నం చేయడం కాదు కదా ... విచారించిన దాఖలాలు సైతం లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా పట్టణంలోని ఫుట్‌పాతులకు మరికొందరు ఆక్రమించుకుని కొంతకాలం వారి వ్యాపారం నిర్వహించి షాపులను పటిష్ట పరిచి అనంతరం వెరొకరికి అద్దెకు ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో బస్టాండ్ ఎదురుగా గల ఫుట్‌పాత్‌పై షాపు వద్ద ఇరువురు వ్యక్తులు అద్దె విషయంలో గొడవ పడిన అంశం నాడు తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇంత జరుగుతున్నా అధికారులు ఉదాశీనత వెనుక మర్మమేమిటో సామాన్యులకు అంతచిక్కని ప్రశ్నగా మారింది. కావున అధికారులు త్వరిత గతిన స్పందించి ఫుట్‌పాతులను ఆక్రమించుకుని వ్యాపారకార్యకలాపాలు సాగిస్తూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూలై 17 – ప్రభాతవార్త:**
స్వచ్ఛ సర్వేక్షణ్ – 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సి న అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త–పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి–పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.




# పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు

**పాల్వంచ, జూలై 17 – ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్, పాల్వంచ సీఐ సతీష్, అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.







# అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం

**- రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూలై 17 – ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్‌ల ద్వారా కలెక్టర్‌తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు. అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు, సిబ్బంది ప్రభాకర్, ఆనంద్, సుమన్, కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ, శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా ఎంపీ రఘురాంరెడ్డి

**- ఎంపీని సన్మానించిన కొత్వాల, కాంగ్రెస్ నాయకులు**

**పాల్వంచ టౌన్, జూలై 17 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డిని ఇన్చార్జిగా నియమితులైనందుకు శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు దర్మసోత్ ఉపేందర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసం మంగయ్య, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిత, గిరిప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గిరిప్రసాద్, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.